ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, డిసెంబర్ 31, 2025 | సంపుటి - 22 | సంచిక 99 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### భారీగా తరలివచ్చిన ప్రజలు, ప్రముఖులు

- అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
- కుటుంబ సమేతంగా తిరుమలకు రేవంత్ రెడ్డి
- శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సిఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

5



తిరుమలతెలుగు రాష్టాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్టాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు.




# తుమ్మల తనయుడితో తంటాలు

## ఖమ్మంలో తనే ఎమ్మెల్యే అన్నట్లుగా సమీక్షలు

- జిల్లా అధికారులకు ఆదేశాలు • తనకి నచ్చిన వారికే పదవుల తాయిలాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంటే రెండు తెలుగు రాష్టాల్లోనే కాదు, జాతీయ స్థాయిలో కూడా పరిచయం అవసరంలేని పలు కుబడి కలిగిన రాజకీయ నేత. అభివృద్ధి ప్రదాత అని ప్రజల్లో ఆయనకు మరొక మంచి పేరు సైతం కలదు. అయితే ఆపేరుకాస్త తన తనయుడి వల్ల మసకబారు తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తన తనయుడు తనే ఖమ్మం ఎమ్మెల్యే అన్నట్లుగా అధికార యంత్రాంగాన్ని తన గుప్పిట పెట్టుకొని హడావుడి చేయడమే దానికి ప్రధానకారణమవుతోంది.

**స్టేట్ బ్యూరో, డిసెంబరు30 (నినాదం):**

మంత్రి తుమ్మల సైతం ఖమ్మం నియోజకవర్గంపై ఈసారి అంతగా దృష్టి పెట్టడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయన కుమారుడే ఇక్కడ షాడో ఎమ్మెల్యేగా పరిపాలన సాగిస్తున్నాడనే విమర్శలు లేకపోలేదు. మంత్రి పర్యటన సమయంలో తప్పదన్నట్లు తమకుతాముగా వచ్చి పాల్గొనడం మినహా అసలైన కాంగ్రెస్ శ్రేణులకు అక్కడ గుర్తింపులేదనే అసంతృప్తి కనిపిస్తోంది. ఆది నుంచి తుమ్మల వెంట టిడిపి, బిఆర్ఎస్ పార్టీలలో నడిచిన వారికే అత్యంత ప్రాధాన్యత లభిస్తోంది. తుమ్మల తనయుడు కూడా వారినే తన వెంట తిప్పుకుంటున్నాడనే ఆరోపణలు కాంగ్రెస్ శ్రేణుల నుంచి వినిపిస్తున్నాయి. రాజకీయాల నుంచి తుమ్మల తప్పుకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రాజకీయ వారసుడుగా తనయుడు యుగంధర్ ఖమ్మం నుంచి పోటీ చేసే ఆలోచనతో ఇప్పటి నుంచే మార్గం సుగమం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఆయన ఖమ్మంపైనే ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనారోగ్యం కారణంగా ఆయన వర్గంతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మంలో ప్రస్తుతం బలహీనంగా ఉండటంతో అది తుమ్మల కుటుంబానికి రాజకీయంగా బాగా కలిసివస్తోంది.

### జనం ఆశలు అడియాశలు..

ప్రత్యక్ష ఎన్నికల్లో చివరిసారిగా పోటీచేస్తున్నా అని తుమ్మల 2023 ఎన్నికల్లో చెప్పడంతో ఖమ్మం పట్టణాన్ని కావలసినంత అభివృద్ధి చేయించుకోవాలనే ఆశతో ఖమ్మం నియోజకవర్గ ప్రజలు ఓట్లేసి రికార్డ్ స్థాయిలో 50 వేల మెజారిటీతో గెలిపించారు. అయితే జనం ఆశలు ఇప్పటికీ నెరవేరకుండా ఈసారి అడియాశలైనాయనే విమర్శలు ఖమ్మం ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. నిజం చెప్పాలంటే గత మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరుల అక్రమ భూదందా, పువ్వాడ ఇండ్లలో దొంగ ఓట్ల నమోదు వంటి అనేక అవినీతి అక్రమాలను ఖమ్మంకు చెందిన కొందరు ఆర్‌టిఐ ప్రతినిధులు వెలుగులోకి తెచ్చి ప్రజల ముందు దోషిగా నిలబెట్టిన కారణంగానే తుమ్మలకు భారీ విజయం, మంత్రి పదవి లభించిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేకంగా, పరోక్షంగా పనిచేసిన వారెవరికీ నేడు కాంగ్రెస్ గవర్నమెంట్‌లో నామినేటెడ్ పదవులుగానీ, కనీస రాజకీయ గుర్తింపుగానీ లేకుండాపోయిందనే వాదనలూ ఉన్నాయి.



### బయటే అభివృద్ధి, సొంతభూములకే లబ్ధి..!

ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల సహకారంతో గడిచిన రెండేళ్ళలో ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి మినహాయిస్తే మంత్రి తుమ్మలకి సంబంధించిన వ్యవసాయ, మార్కెటింగ్ అండ్ సహకార, చేనేత జౌళి శాఖల ద్వారా నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి శూన్యమనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇరిగేషన్ శాఖ నిధులతో చేపట్టిన సీతారామ సాగర్ ప్రాజెక్టు నీరు కూడా ఖమ్మం నియోజకవర్గానికి గాకుండా దమ్మపేట మండలంలో తుమ్మలకు భూములున్న ప్రాంతానికే ఎక్కువ ఉపయోగమని, అలాగే సూర్యాపేట – దేవరాపల్లి హైవే రోడ్డు కూడా తుమ్మల భూముల పక్క నుంచి వెళ్ళడం వలన ఎక్కువ లాభం మంత్రి తుమ్మలకే అని ఆయన వ్యతిరేకులు విమర్శిస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మునుపెన్నడు లేనివిధంగా ఈసారి తుమ్మల లబ్ధి పొందుతున్నారనే విమర్శలు కోకొల్లలు. దీనినే ఇల్లు చక్కబెట్టుకోవడం అని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

- ఏ పంట పండించినా అందని గిట్టుబాటు
- రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన

**అమరావతి,డిసెంబర్30(నినాదం):**

5

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండిరచినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్`ఆంధ్రా ఫుడ్`గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల



రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
- బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్

**హైదరాబాద్,డిసెంబరు 30(నినాదం):**

2

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు.

# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

- క్రైం రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 30(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

2




# జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

- మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు
- అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు

**హైదరాబాద్,డిసెంబర్30(నినాదం):**

అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

2

# బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

## మరో హిందువు దారుణ హత్య



2

**ఢాకా,డిసెంబర్30(నినాదం):**

బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడిరచాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

# కేసీఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

- పాలమూరు`రంగారెడ్డిపై మాట్లాడుతారా
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ
- 2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ

2

**హైదరాబాద్,డిసెంబరు 30 (నినాదం):**

కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు.



# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

- శంకర్ గుప్తం మురుగుకాల్వ పూడికతీతకు శంకుస్థాపన
- రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం

**అంబేద్కర్ కోనసీమ, నినాదం:**

2

కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్లు పొడవునా పూడికతీత పనులు,14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు.



# విజయవాడ రహదారిపై కన్నేయండి

## సంక్రాంతి రద్దీ లేకుండా ప్లాన్ చేయండి

### అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

**సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.**

2



## తెలంగాణ అసెంబ్లీ బీఆర్ఎస్ లీడర్ల నియామకం

విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## విజయవాడ రహదారిపై కన్నేయండి

**హైదరాబాద్, నినాదం:**

సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్`విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

## కేసీఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే విపక్షనేతగా ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీలో కెసిఆర్ ఎక్కడా కనిపించలేదు. కేవలం సంతకం పెట్టి వెళ్లిపోయారు. కనీసం ఇప్పుడైనా రాకుటే ఇక బిఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కూడా కానరాదు.

## కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో అధికారులకు పవన్ కీలక సూచనలు చేశారు. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఖ:దాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్ డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడిరచారు. ఈ పనులకు రూ.20.62 కోట్లు కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.


**గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్**

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 జూన్, 2024తో త్రైమాసికపు ముగింపు కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | ఏకీకృత | | |
|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు |
| | | 30-06-2024 | 30-06-2023 | 31-03-2024 | 30-06-2024 | 30-06-2023 | 31-03-2024 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 11,940.77 | 18,480.33 | 67,955.03 | 11,940.77 | 18,480.33 | 67,955.03 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | (1,640.20) | 443.37 | 3,243.06 | (1,640.20) | 443.37 | (1,695.89) |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 1,640.20) | (3,626.03) | (5,301.82) | (1,285.69) | (3,817.87) | 4,145.88 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (1,640.20) | (3,626.03) | (5,301.82) | (1,285.69) | (3,817.87) | 4,145.88 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (1,538.40) | (3,538.87) | (4,970.29) | (1,394.98) | (3,775.37) | 4,315.03 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | (143,673.77) | | | (159,267.71) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ.2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించిననూ మరియు కొనసాగించకపోయిననూ) | | | | | | |
| | - బేసిక్ & డైల్యూటెడ్ | (0.88) | (1.94) | (2.83) | (0.69) | (2.04) | 2.21 |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 జూన్, 2024 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 30 జూన్, 2024 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
టి.వి.సందీప్ కుమార్ రెడ్డి
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00005573

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29-12-2025


# తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిరదని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడిరచారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడిరచారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 ? పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13? తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23? రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.



## జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా

**బనకచర్లపై ఫైల్లు కదులుతుంటే ఏం చేస్తున్నారు**

**బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, :**

ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి ` బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతో ఉన్న అనుబంధంతోనే తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. తెలంగాణ జలదోపిడికి సూత్రదారి ఆదిత్య నాథ్ దాస్ అని ఆరోపణలు చేశారు. తెలంగాణ ద్రోహి ఆయనేనని ఆక్షేపించారు. ఆదిత్య నాథ్ దాస్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.



## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

**ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా**

కోల్‌కతా :

భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్`బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు.

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

**అతిచేస్తే కఠిన చర్యలు తప్పవు**

**విశాఖ పోలీస్ కమిషనర్ హెచ్చరిక**

విశాఖపట్నం : నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పలు కఠిన ఆంక్షలను విధించింది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చినప్పటికీ, రాత్రి 12 గంటల వరకు మాత్రమే కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని విశాఖపట్నం సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బుల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు, అసాంఘిక చర్యలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు పాల్గొన్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోమని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరమంతా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో డ్రంకె?న్‌డ్రైవ్ పరీక్షలు, ట్రిపుల్ రైడిరగ్‌పై ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తామని వెల్లడిరచారు. అతిగా మద్యం సేవించి వాహనం నడిపితే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైక్ సైలెన్సర్లతో హడావుడి చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని వెంటనే అరెస్టు చేస్తామని తెలిపారు. అలాగే ఈ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలోని వర్లను డిసెంబర్ 31వ తేదీ రాత్రి మూసివేస్తామని ప్రకటించారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. నగర భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని.. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిక్షణం మానిటరింగ్ కొనసాగిస్తామని వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించినా లేదా వాటి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడినా అరెస్టులు తప్పవని హెచ్చరించారు. సాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ చర్యలు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు సాధ్యమవుతాయని తెలిపారు. నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలన్న ఉద్దేశంతో ముందుకు వెళ్లాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వేడుకల పేరుతో ప్రాణాలకు ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.

## నూతన వేడుకల్లో క్యాబ్ సర్వీసులపై పోలీసుల నజర్

**ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు**

**ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలన్న పోలీసులు**

హైదరాబాద్,డిసెంబరు 30 :

నూతన సంవత్సర వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల అనంతరం ప్రజలు ఇంటికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా క్యాబ్, ఆటో, బైక్ సేవల విషయంలో ప్రయాణికులు ఏమైన సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావ్ భూపాల్ విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబరు 31వ తేదీ రాత్రి నగరంలో రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబ్‌లు రాకపోవడం, ఆటో లేదా బైక్ డ్రైవర్లు చెప్పిన ప్రాంతానికి రావడానికి నిరాకరించడం, లేదా సాధారణం కంటే అధికంగా డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని జాయింట్ సీపీ వ్యాఖ్యానించారు.

టువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడిరచారు. ఆటో, క్యాబ్, బైక్ డ్రైవర్లు అధిక చార్జీలు అడిగినా, లేదా బుక్ చేసిన క్యాబ్ రావడంలో నిర్లక్ష్యం చూపినా వెంటనే ఈ 94906 17346 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గజరావ్ భూపాల్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల అనంతరం రాత్రి వేళ ఒంటరిగా ప్రయాణించే వారు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరమంతా ట్రాఫిక్ పోలీసులు, పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడిరచారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణానికి అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలని, కానీ భద్రత విషయంలో రాజీపడవద్దని సూచించారు. వేడుకల అనంతరం మద్యం సేవించి వాహనం నడపకుండా క్యాబ్ లేదా ఇతర రవాణా సేవలను వినియోగించాలని కోరారు. అదే సమయంలో, రవాణా సేవల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల నిర్ణయంతో ప్రయాణికులకు భరోసా కలిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్య ఎదురైనప్పుడు నేరుగా పోలీసులను సంప్రదించవచ్చనే అవగాహన ప్రజల్లో పెరిగితే అక్రమ వసూళ్లకు పాల్పడే క్యాబ్ నిర్వాహకులకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరేందుకు సైబరాబాద్ పోలీసులు తీసుకున్న ఈ చర్యలు అభినందనీయమని భాగ్యనగరవాసులు అంటున్నారు.

## పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దాలి

**దేశానికి దిక్సూచిగా మార్చాలి- పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్ :

తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వినూత్న మార్పులు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం తారామతి బరాదరిలో 'టూరిజం అండ్ ఇట్స్ విజన్ 2026' మేధోమథన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీటీడీసీ రూపొందించిన టేబుల్ క్యాలెండర్ 2026ను ఆవిష్కరించారు. అనంతరం టూరిజం అండ్ ఇట్స్ విజన్ ? 2026 వర్క్‌షాప్‌లో అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. ప్రకృతి, వారసత్వ సంపదే తెలంగాణ బలమని చెప్పుకొచ్చారు. కొత్త అద్భుతాలు కాదని.. ఉన్న వనరులకు మెరుగులు పరిస్తే చాలని తెలిపారు. దేశీ, విదేశీ పర్యాటకులు తెలంగాణ వైపు చూసేలా తాము ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు . గ్రామీణ అద్భుతాలను నగరవాసులకు చేరవేయాలని సూచించారు. పర్యాటక రంగంలో నూతన ఒరవడి రావాలని కోరారు. పర్యాటక అద్భుతాలను ప్రపంచానికి చూపాలని అన్నారు. తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదామని తెలిపారు. వినూత్న ఆవిష్కరణలతో పర్యాటకులను ఆకర్షించాలని చెప్పుకొచ్చారు. వసతులు, హాస్పిటాలిటీలో రాజీ పడొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 సెప్టెంబర్, 2024తో త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 30-09-2023 ఆడిట్ కానివి | స్వతంత్ర: అర్ధ సం॥ర ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 30-09-2023 ఆడిట్ కానివి | ఏకీకృత: అర్ధ సం॥ర ముగింపు 30-09-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 10,255.15 | 20,019.28 | 22,195.92 | 67,955.03 | 10,255.15 | 20,019.28 | 38,499.61 | 67,955.03 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | 648.50 | 412.00 | (991.70) | 3,243.06 | 648.50 | 411.99 | 855.36 | (1,695.89) |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | (1,838.90) | 412.00 | (3,479.10) | (5,301.82) | (1,997.48) | 426.35 | (3,391.52) | 4,145.88 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (1,838.90) | 412.00 | (3,479.10) | (5,301.82) | (1,997.48) | 426.35 | (3,391.52) | 4,145.88 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (2,102.45) | 450.44 | (3,640.85) | (4,970.29) | (2,106.78) | 468.85 | (3,306.52) | 4,315.03 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | | (143,673.77) | | | | (159,267.71) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ.2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించినవూ మరియు కొనసాగించకపోయినవూ) | | | | | | | | |
| | - బేసిక్ & డైల్యూటెడ్ | (0.98) | 0.32 | (1.86) | (2.83) | (1.07) | 0.23 | (1.81) | 2.21 |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 సెప్టెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 30 సెప్టెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
టి.వి.సందీప్ కుమార్ రెడ్డి
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00005573

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29-12-2025



# చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & C55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.లు HL24EIL000128068 శ్రీ/శ్రీమతి ఆరెల్లి నరసింగం, శ్రీ/శ్రీమతి ఆరెల్లి శైలజ, ఇరువురి నివాసం: ఇ.నెం. 13-17-80, ఫ్లాట్ నెం. 401, రోడ్ నెం. 4 శ్రీ నగర్ కాలనీ, గడ్డి అన్నారం, క్రోమా ఎలక్ట్రానిక్స్ దగ్గర, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500060. మరియు నివాసం: ఇ.నెం. 13-15-57 పాత ఇ.నెం. 15-57, ప్లాట్ నెం. 24 భాగం, కొదండరామ నగర్ కాలనీ, ఎన్ఎ, గడ్డిఅన్నారం గ్రామం, సరూర్‌నగర్ మండలం, ఆర్ఆర్ జిల్లా, తెలంగాణ-500060. | బకాయి మొత్తం 10.07.2025 నాటికి రూ. 41,74,532/- (రూపాయలు నలభై ఒక్క లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల ముప్పై రెండు మాత్రమే) | జిహెచ్ఎంసి యొక్క ఎల్‌బి నగర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, గడ్డి అన్నారం గ్రామం, కొదండరామ నగర్ కాలనీ వద్ద గల 180 చ.గ.లు లేదా 150.49 చ.మీ.ల విస్తీర్ణము, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 757 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 757 చ.అ.లు మొత్తం ఫ్లింత్ ఏరియా 1514 చ.అ.లు కలిగియుండి సర్వే నెం. 177, 178 మరియు 186లో ప్లాట్ నెం. 24 భాగముపై పాత ఇ.నెం. 15-57, ఇ.నెం. 13-15-57 (పిటిఐ నెం. 1039905353) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం. 13-15-56 & యజమానుల ఇల్లు, దక్షిణం: ఇ.నెం. 13-15-59, తూర్పు: ప్లాట్ నెం. 20పై పొరుగువారి ఇల్లు, పడమర: 25' వెడల్పు రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 1,53,59,000/- (రూపాయలు ఒక కోటి యాభై మూడు లక్షల యాభై తొమ్మిది వేలు మాత్రమే) / రూ. 15,35,900/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందలు మాత్రమే) | 04.02.2026న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు దాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 02.02.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది : 03.02.2026న సా.05.00 గం॥ల లోగా.

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు దాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ విక్రమ్ రెడ్డి, మొబైల్ నెం.9291506151, శ్రీమతి కోమల్ శర్మ, మొబైల్ నెం.8870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

తేది : 30.12.2025
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ



# ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లూంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://ikfhomefinance.com and: https://bankauctions.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం(లు): LXSM02424-250013389 1. శ్రీ ఉప్పల్ శ్రీనివాస్, తండ్రి శ్రీ ఉప్పల్ తిరుపతి 2. శ్రీ ఉప్పల్ తిరుమలేష్, తండ్రి శ్రీ ఉప్పల్ శ్రీనివాస్ 3. శ్రీమతి ఉప్పల్ ధనలక్ష్మి, భర్త శ్రీ ఉప్పల్ శ్రీనివాస్ 4. శ్రీమతి కొమర శ్రీలత, తండ్రి నర్సిమ్లు గౌడ్ కొమర క్ర.సం. 1, 2, 3 & 4 ల కొరకు చిరునామా: 17/ఎ, ఎన్‌జిఐఎస్ కాలనీ, గీత స్కూల్ దగ్గర, చేగుంట, మెదక్, తెలంగాణ-502255 ఇంకా ఇక్కడ కూడా క్ర.సం. 2 కొరకు చిరునామా: తెలంగాణ ప్రభుత్వము, పిడిడిడబ్ల్యుఎస్‌పి శాఖ, ఓ/ఒ. కార్యనిర్వాహక ఇంజనీర్ టిడిడబ్ల్యుఎస్‌పి ఆర్‌డబ్ల్యుఎస్, చిల్డ్రన్స్ పార్కు దగ్గర, మెదక్, తెలంగాణ-502255. | 29.12.2025 నాటికి రూ. 53,99,341/- (రూపాయలు యాభై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల నలభై ఒక్కటి మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామాయంపేట, జి.పి చేగుంట పరిధి, టి.జి., మెదక్ జిల్లా, చేగుంట మం॥, చేగుంట గ్రా॥ ఏరియా లోపల, వార్డు నెం. 9 వద్ద సర్వే నెం. 17 మరియు సర్వే నెం. 17/ఎ లలో మొత్తం ఏరియా విస్తీర్ణము 100 చ॥గ॥లు లేదా ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 672 చ॥అ॥లు మరియు మొదటిఅంతస్తు ఏరియా 672 చ॥అ॥లతో నిర్మించబడిన ఖాళీ మరియు ఆర్‌సిసి ఇంటి నెం. 17/ఎ, వివిఎల్‌టిఎన్ అసెస్‌మెంట్ నెం. 320612500360 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తులసిరాం యొక్క ప్లాటు, తూర్పు: బి.వి. సుమతి యొక్క ఖాళీ స్థలం, పడమర: ఆర్. రామచంద్రం యొక్క ఖాళీ స్థలం. | భౌతిక స్వాధీనం | రూ. 37,00,000/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు మాత్రమే) / రూ. 3,70,000/- (రూపాయలు మూడు లక్షల డెబ్బై వేలు మాత్రమే) | 31.01.2026 మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు దాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |

తనిఖీ తేది మరియు సమయం: 03.02.2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 02.02.2026న సా. 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు దాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధికారులు శ్రీ బాలాజీ ఠాకూర్ అతని మొబైల్ నెం. 917396899696 మరియు మెయిల్ ఐడి: balaji.t@ikfhomefinance.com /శ్రీ మల్యాల రవికిరణ్ అతని మొబైల్ నెం. 7794858855 వారిని సంప్రదించవలెను. ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.

తేది: 29.12.2025
ప్రదేశం: మెదక్, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తరఫున



IN THE COURT OF THE HON'BLE 11nd ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST, AT: MALKAJGIRI

O. S. No. 792 of 2025

1. SMT. GAMBHEERA W/o Late Radha kanth Jha, aged about 57 years, Occ: House hold
2. SIDDHARTHA SHANKAR HA S/o Late. Occ: Private Employee
3. RUBHY JHA D/o Late. Radhakanth Jha, Employee, Radhakanth Jha, aged about 31 years, aged about 28 years, Occ: Private
4. POOJA HA D/O Late Radhakanth Jha, aged about: 23 years, Occ: Private Employee
5. MANISHA JHA D/o Late Radhakanth Jha, aged about: 21 years, Occ: Private Employee
6. ANISHA JHA D/o Late Radhakanth Jha, aged about: 20 years, Occ: Private Employee

All are Resident of H. No. 3-4-103/ ELEC /1, A. R. Enclave, Narsimha Nagar, Mallapur Village, Uppal Mandal, Medchal-Malkajgiri District.

Plaintiffs

And

1. The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District.
2. The Branch Manager, Union Bank of India, S.M.E. Nacharam Branch, Medchal-Malkajgiri District.
3. The All Concerned

Defendants

Whereas the plaintiffs have filed the above suit against you and others for declaration of legal heirs of late Radhakanth Jha, the same is posted for hearing in person or through your advocate/ Pleader with your absence if any at 10-30 on 09-01-2026 for your appearance. You are hereby summoned to appear either A.M. on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte.

BY ORDER OF THE HON'BLE COURT

K. BALRAJ Advocate,
42-785/1A, Andal Nagar,
Moula-ali, Malkajgiri,
Medchal-Malkajgiri-40.



# ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, ఎంహెచ్.

## డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో (ది రూల్స్)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ 24.03.2025న జారీ చేసిన ఉత్తర్వులో తగువిధముగా నమోదు చేయబడింది, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్‌ను నివారిస్తున్నారని దిగువ సంతకందారుకు తెలిసింది. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సర్వీస్‌ను అతిక్రమించడం జరిగింది మరియు పత్రికలో ప్రచురించడమైనది. డిమాండ్ నోటీసు(ల) యొక్క అంశాలు దిగువ తెలుపబడియున్నవి.
పైన తెలిపిన దానికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని ఇతర దాక్యుమెంట్లు/ రైటింగ్స్ మరియు రుణ ఒప్పందంతో చదువబడుతూ కాలం (డి)లో దిగువ తెలిపిన సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు దిగువ వివరించబడిన విధంగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేది నుండి 60 రోజులలోగా ABCLకు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/ చట్టబద్ధవారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరోసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణము తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా సదరు రుణగ్రహీతలచే ABCLకు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు) తనఖా పెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది / రావల్సిన బకాయి మొత్తం | స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ బిఆర్ఎస్ లక్ష్మీ కీర్తన ప్రతినిధిగా ప్రొప్రైటర్ బూర ప్రవీణ్, షట్టర్ నెం, సి13, గ్రౌండ్ ఫ్లోర్ కందకట్ల గేట్‌వే, కెవిసి క్రాస్ రోడ్ హనమకొండ వరంగల్-506001. మరియు నెం.35-4-1, గోపాల్‌పూర్ హన్మకొండ, విద్యారణ్యపురి, వరంగల్, తెలంగాణ- 506009. ఫోన్: 9395103143, 9014238143 ఇమెయిల్- meesevapraveen@gmail.com. మరియు షెడ్ నెం.8, ఐపి రాంపూర్, సర్వే నెం.157, రాంపు గ్రా కాజీపేట (మం), హన్మకొండ జిల్లా- 506003. 2. శ్రీ బూర ప్రవీణ్, తండ్రి బూర వెంకటేశ్వర్లు, నెం.35-4-1, గోపాల్‌పూర్ హన్మకొండ, విద్యారణ్యపురి, వరంగల్ తెలంగాణ -506009. ఫోన్ - 9395103143. మరియు షెడ్ నెం.8, ఐపి రాంపూర్, సర్వే నం. 157, రాంపు గ్రా కాజీపేట(మం), హన్మకొండ జిల్లా- 506003. మరియు షట్టర్ నెం. సి13, గ్రౌండ్ ఫ్లోర్ కందకట్ల గేట్‌వే, కెవిసి క్రాస్ రోడ్ హన్మకొండ వరంగల్- 506001. 3. శ్రీమతి బండి నిర్మల, భర్త బూర ప్రవీణ్, నం.4-119, గోపాల్‌పూర్ హన్మకొండ, భీమారం (గ్రామీణ) వరంగల్ భీమారం, తెలంగాణ- 506015 ఫోన్- 9395103143. మరియు నం.35-4-1, గోపాల్‌పూర్ హన్మకొండ, విద్యారణ్యపురి, వరంగల్, తెలంగాణ- 506009 మరియు షెడ్ నెం.8, ఐపి రాంపూర్, సర్వే నెం. 157, రాంపు గ్రా కాజీపేట (మం), హనుమకొండ జిల్లా- 506003. రుణ ఖాతా నెం. ABWARSTS000000542532 | 30.12.2025 & 04.07.2025 / 13.08.2025 నాటికి రూ. 20,16,185.76 | గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హన్మకొండ జిల్లా, ధర్మసాగర్ రెవెన్యూ మండలం, రాంపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 157 (భాగము)లోని రాంపూర్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉన్న 68.60 ఫ్లింత్ ఏరియా కలిగిన ప్లాట్ ఏరియా 412.33 చ.మీ.లు (493.14 చ.గ.లు) విస్తీర్ణం గల ఓపెన్ షెడ్ నెం.8 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12.00 మీటర్ల వెడల్పు రోడ్డు, పశ్చిమం: దేవాదుల కాలువ, ఉత్తరం: షెడ్ నెం.9, దక్షిణం: షెడ్ నెం.7. ఇది ఘన్‌పూర్ (స్టేషన్) సబ్-రిజిస్ట్రార్ మరియు వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికార పరిధిలో ఉంది. ఇప్పటికే ఉన్న కట్టడము మరియు భవనంతో సహా. |
| 2. | 1. మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వరి టైలరింగ్ మెటీరియల్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ గడిల ఉదయ్ సింగ్, 5-248/8/2 సాయి బాబా నగర్ కాలనీ మేడ్చల్, మల్కాజిగిరి తెలంగాణ, హైదరాబాద్- 501401. మరియు ఇం.నెం- 1-380 స్టేషన్ రోడ్ మేడ్చల్ హైదరాబాద్- 501401. ఫోన్- 9100487641 ఇ-మెయిల్- Suday3865@gmail.com. 2. శ్రీ గడిల ఉదయ్ సింగ్, తండ్రి గడిల మున్నా సింగ్, 5-248/8/2 సాయి బాబా నగర్ బాయ్స్ హై స్కూల్ సమీపంలో, మేడ్చల్, మల్కాజిగిరి, హైదరాబాద్- 501401. 3. శ్రీమతి అంజనీ బాయి, భర్త గడిల మున్నా సింగ్, 5-248/8/2 సాయి బాబా నగర్ బాయ్స్ హై స్కూల్ సమీపంలో, మేడ్చల్, మల్కాజిగిరి, తెలంగాణ, హైదరాబాద్- 501401. రుణ ఖాతా నెం. ABHYDSTS000000629905 | 30.12.2025 & 03.06.2025 / 25.11.2025 నాటికి రూ. 20,20,694.80 | రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ గ్రామం మరియు మండలం, గ్రామం మరియు గ్రామ పంచాయతీ బ్లాక్ నెం.4 వద్ద ఉన్న సర్వే నెం. 1054లోని 293 చ.గ.లు లేదా 244.94 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, ప్లాట్ నెం. 14/భాగం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 13, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.14/భాగం. ఇప్పటికే ఉన్న భవనం మరియు నిర్మాణం ఏవైనా ఉంటే వాటితో సహా. |

పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీసులో మరింత వివరముగా తెలిపిన విధంగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో పాటు చెల్లింపు తేది మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు అయిన ఖర్చుచేసిన అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. పై తెలిపిన విధంగా రుణగ్రహీత ABCL కు చెల్లించడంలో విఫలమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు రూల్స్ క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధవారుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) యొక్క వ్యయములు మరియు పరిణామముల నష్టపూచికి లోబడి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) పై ABCL ముందుకు సాగుతుంది.
ABCL ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకము, లీజు ద్వారా, ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) బదిలీ చేయకుండా సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)ను నిషేధించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద ఇది తుది నోటీసుగా గమనించవలెను. రుణగ్రహీత(ల) యొక్క నష్టపూచి, బాధ్యత & వ్యయాలపై పైన తెలిపిన హక్కులలో దేనినైన లేదా అన్నింటిని వినియోగించుకునే హక్కు ABCL కలిగి ఉందని చెప్పనవసరం లేదు.

సం/-
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ప్రదేశం: వరంగల్, రంగారెడ్డి, తెలంగాణ
తేది: 31.12.2025


# మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ 10,000 ఆర్థిక సాయం

మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మూడ
లక్ష్మమ్మ కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం

స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ తౌరియా
కుటుంబానికి 10000 ఆర్థిక సాయం



**మహేశ్వరం డిసెంబర్ 30 ( నినాదం) :** కడ్తాల్ మండలం గనుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కనుగుబాయ్ తండకు చెందిన విస్లావత్ థౌరియా నాయక్ మంగళ వారం ఉదయం 6 గంటలకు మరణిం చడం జరిగింది. విష యం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తౌరియా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తార్య మృతదేహానికి పూలమాలేసి నివాళు లర్పిం చారు. తదుపరి థౌరియా కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు కడ్తాల్ గ్రామానికి చెందిన మూడ లక్ష్మమ్మ కు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ బీసీ మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేష్ ఉప సర్పంచ్ లక్పతి నాయక్ వార్డు సభ్యులు శ్రీను నాయక్ నాగార్జున రాజు నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్ నాయకులు భీమన్ దేవ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ నరేష్ జాన్యా రవి శ్రీను సేవ్య వెంకటేష్ సైదులు గణేష్ లక్ష్మయ్య నర్సింగ్ సక్రు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

## లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 27 డిసెంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1) సయ్యద్ దస్తగీర్ షా, తండ్రి సయ్యద్ అహ్మద్ షా, వయస్సు 48 సంవత్సరాలు, వృత్తి: బిర్యానీ పాయింట్ బిజినెస్, నివాసం: ప్లాట్ నెం: 145, రామ్ రాజ్ నగర్, రోడ్ నెం. 2, ముత్తంగి (గ్రామం), పటాన్‌చెరు (మండలం), సంగారెడ్డి జిల్లా, పిన్: 502319. ఫోన్: 7893611694. (2) సయ్యద్ నజియా, భర్త సయ్యద్ దస్తగీర్ షా, వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ నెం: 145, రామ్ రాజ్ నగర్, రోడ్ నెం. 2, ముత్తంగి (గ్రామం), పటాన్‌చెరు (మండలం), సంగారెడ్డి జిల్లా, పిన్: 502319. (3) సయ్యద్ సోహైల్, తండ్రి యూనిస్, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 14-305/26/1, వాడే-ఇ-సాలేహీన్, హోలీ జలపల్లి, పటాన్‌చెరు (గ్రామం) & (మండలం), సంగారెడ్డి జిల్లా, పిన్: 502319 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 32,61,350/- (రూపాయలు ముప్పై రెండు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల యాభై మాత్రమే) |

MIYPRTF2207180002 - స్థిరాస్తి యొక్క వివరణ: సంగారెడ్డి జిల్లా, చిట్కుల్ గ్రా॥, జి.పి. క్రింద, పటాన్‌చెరు మం॥, చిట్కుల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 301/ఎ, 302, 309 మరియు 292 లో 133.5 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 203/ఉత్తరం వైపు భాగము యావదాస్తి. ప్లాట్ నెం. 203/ఉత్తరం వైపు భాగము సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 204, దక్షిణం: ప్లాట్ నెం. 223/దక్షిణం వైపు భాగము, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 190.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: పటాన్‌చెరు (మండలం), సంగారెడ్డి (జిల్లా)
తేది: 27-12-2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

31 డిసెంబర్, 2024తో త్రైమాసికపు మరియు 9 నెలల ముగింపు కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31-12-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31-12-2023 ఆడిట్ కానివి | స్వతంత్ర: 9 నెలల ముగింపు 31-12-2024 ఆడిట్ కానివి | స్వతంత్ర: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 31-12-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 31-12-2023 ఆడిట్ కానివి | ఏకీకృత: 9 నెలల ముగింపు 31-12-2024 ఆడిట్ కానివి | ఏకీకృత: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 9,082.92 | 13,009.68 | 31,278.84 | 67,955.03 | 16,445.74 | 18,551.23 | 67,955.03 | 101,720.97 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | (201.97) | 1,053.62 | (1,193.68) | 3,243.06 | (3,604.87) | (9,693.32) | (1,695.89) | (104,932.35) |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | (201.97) | (1,352.61) | (3,681.08) | (5,301.82) | 8,777.18 | (55,233.45) | 4,145.88 | (150,411.42) |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (201.97) | (1,352.61) | (3,681.08) | (5,301.82) | 8,777.18 | (55,233.45) | 4,145.88 | (150,411.42) |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (242.25) | (1,277.65) | (3,883.11) | (4,970.29) | 8,818.81 | (55,054.65) | 4,315.03 | (150,228.03) |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | - | (143,673.77) | | | (159,267.71) | (163,582.73) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ.2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించినవూ మరియు కొనసాగించకపోయినవూ) | | | | | | | | |
| | - బేసిక్ & డైల్యూటెడ్ | (0.11) | (0.72) | (1.97) | (2.83) | 4.62 | 29.51 | 2.21 | (80.35) |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు 9 నెలల ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు 9 నెలల ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
టి.వి.సందీప్ కుమార్ రెడ్డి
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00005573

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29-12-2025



# గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ కార్యాలయం: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

31 మార్చి, 2025తో త్రైమాసికం మరియు ముగిసిన సంవత్సరానికి సంబంధించిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి | స్వతంత్ర: సంవత్సర ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | స్వతంత్ర: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి | ఏకీకృత: సంవత్సర ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి | ఏకీకృత: సంవత్సర ముగింపు 31-03-2024 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 13,713.61 | 16,445.74 | 44,992.45 | 67,955.03 | 13,713.61 | 16,445.74 | 44,992.45 | 67,955.03 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు పూర్వము, మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు) | (2,868.10) | 1,334.07 | (4,061.78) | 3,243.06 | 16,327.04 | (3,604.87) | 15,133.33 | (1,695.89) |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | (3,198.53) | (735.18) | (6,879.61) | (5,301.82) | 15,869.42 | 8,777.18 | 12,389.21 | 4,145.88 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు తరువాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటముల తరువాత) | (3,198.53) | (735.18) | (6,879.61) | (5,301.82) | 15,869.31 | 8,777.18 | 12,389.10 | 4,145.88 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (3,478.49) | (624.53) | (7,361.60) | (4,970.29) | 15,670.54 | 8,818.81 | 11,862.45 | 4,315.03 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా | | | (151,035.37) | (143,673.77) | | | (147,405.26) | (159,267.71) |
| 8 | షేర్ ప్రకారం ఆదాయం (రూ.2/- ఒక్కొక్కటి) (ఆపరేషన్లు కొనసాగించినవూ మరియు కొనసాగించకపోయినవూ) | | | | | | | | |
| | - బేసిక్ & డైల్యూటెడ్ | (1.71) | (0.39) | (3.68) | (2.83) | 8.65 | 4.62 | 6.62 | 2.21 |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 మార్చి, 2025 నాటి త్రైమాశికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశంను స్టాక్ ఎక్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in. నందు కూడా లభ్యమగును. దిగువ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరఫున
టి.వి.సందీప్ కుమార్ రెడ్డి
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00005573

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29-12-2025


# శ్రీ మహా గణపతి దేవస్థానంలో ఘనంగా ముక్కోటి - వైకుంఠ ఏకాదశి పూజలు





**అల్వాల్, డిసెంబర్ 30 (నినాదం) :** శ్రీ మహా గణపతి దేవస్థానం మచ్చ బోలారం ఆలయ చైర్మన్ ధర్మకర్త మానవ హక్కుల కమిటీ పోషకుడు అరుణోదయ నరహరి రావు గారు విలేకరులతో మాట్లడుతూ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు మరియు వైకుంట ఏకాదశి ఉత్తర ద్వార దర్శనాలు గణముగ జరిపము అని తెలియపరు, భక్తులు ఆదిక సంక్యలో పాల్గోని స్వామి వారి ఆశీస్సులు తీస్కున్నారు. ఈ ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి, సీతారాముల ఆలయము మరియు శ్రీ కృష్ణ విశ్వరూపం గీతా మందిరం అన్నీ మహా విష్ణువు అవతారాలు ఉత్తరం వైపు ఉండటం ప్రత్యేకం అని ఆలయ దర్మకర్త తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేశారు, ఈ ఆలయంలో అందరు దేవతలను ఒకేచోట ప్రతిష్ట చేసాను, భక్తులు ఎలాంటి పూజలు అయినా టిక్కెట్ లేకుండా చేస్కోవచ్చు అని తెలిపారు.ప్రెసిడెంట్ ట్రస్టీ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ పాలుగొన్నారు.

# ఎరువుల పంపిణీలో అలసత్వం వద్దు

### ఒకే దగ్గర యూరియా నిలువ చేయడంపై కలెక్టర్ ఆగ్రహం

### నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక వ్యవసాయ కేంద్రం, యూరియా లభ్యత, సరఫరాను, పర్యవేచించిన కలెక్టర్ బాదావత్ సంతోష్ యూరియా కొరత లేకుండా రైతులందరికీ అందేలా చూడాలని, అవసరమైతే ఉదయం 6 గంటల నుంచే అమ్మకాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు, కృత్రిమ కొరత సృష్టించవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సరఫరాలో జాప్యం చేయకుండా చూడాలని, ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పెద్దకొత్తపల్లి వ్యవసాయ కేంద్రంలో యూరియాను ఒకే దగ్గర దంపు చేయడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం చేశారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల్లో గ్రామాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు రోజువారీగా రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## జనవరి 2న స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంక్ నందు 2026 జనవరి 2న, ఉదయం 10 గంటలకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రతినెల ప్రసవాలకు వచ్చిన గర్భవతులకు, ఆర్థోపెడిక్ సర్జరీ రోగులకు, సాధారణ సర్జరీ రోగులకు, రక్తహీనత గల రోగులకు 200 బ్లడ్ యూనిట్లో అవసరం ఉంటుందని, నాగర్ కర్నూలు జిల్లాలోని యువత, మరియు రక్త దాతలు స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొని ఒక యూనిట్ రక్తాన్ని అందజేయాలని ఆయన కోరారు.రక్తదానం చేసిన వారికి ప్రత్యేకంగాసర్టిఫికెట్, పండ్లు,జ్యూస్ అందజేస్తారని తెలిపారు. గతంలో రక్తం ఇచ్చినవారు కూడా ఈ శిబిరంలో రక్తదానం చేయవచ్చునని తెలిపారు. శిబిరానికి జిల్లాలోని యువత ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థల వారు మహిళా సంఘాల వారు పాల్గొని సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి సెల్ నెంబర్ 9014932408 సంప్రదించాలన్నారు.

### అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో..

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**ఖమ్మం, డిసెంబర్ 30(నినాదం):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ముఖంగా ఉన్న స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనులు తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు దర్శనానికి ఐదు గంటల నుండి క్యూలైన్లో బార్లు తీరి స్వామి వారిని సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకోవడం జరిగి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు బొల్లి కొమరయ్య ప్రధాన పురం తిరుపతయ్య అల్లిక అంజయ్య బెల్లి కొండలరావు పల్లపు సత్యం దండా జ్యోతి రెడ్డి అల్లిక వీరబాబు బంధు వెంకటేశ్వర్లు మేకల వీరన్న గుగ్గులోత్ మణికంఠ అయితేనబోయిన వెంకటేశ్వర్లు బానోతు సూర్యం గుగ్గులోత్ విజయ దాచేపల్లి సంతోష్ పోలె బోయిన నాగేశ్వరరావు బత్తిని గణేష్ పాల్గొన్నారు.

### అతి చిన్న వయసు నుంచే

## రాజకీయాల్లో కొమ్మూరి నరేష్‌కు మక్కువ




**పాలేరు, డిసెంబర్ 30 (నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గ్రామమునకు,చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు,సోషల్ మీడియా నాయకుడు కొమ్మూరి నరేష్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ చురుకుగా పాల్గొంటున్న కొమ్మరి నరేష్ ఈ పేరు నేలకొండపల్లి మండల వ్యాప్తంగా యువతలో రాజకీయ నాయకులు కి తెలియని వ్యక్తులు ఉండరు అతి చిన్న వయసులోనే విద్యార్థి సంఘంలో,యువజన సంఘంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలు అత్యవసరం మైతే రక్తదానం చేస్తూ, ఖమ్మం జిల్లా ఎస్పీ సునీల్ దత్తు ద్వారా అవార్డు అందుకుంటూ,ఉత్సాహంగా సేవాకార్యక్రమాలు చేస్తునే నేడు అధికార పార్టీ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ ఉత్సాహంగా ఉంటున్నా కొమ్మూరి నరేష్,రానున్న కాలంలో కూడా ఇదే ఉత్సాహంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ కోసం మరింత రెట్టింపు తో 2026 కూడా,సామాజిక సేవ కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలు,నిరవస్తు అందరి మనగాడ పొందుతూ పొంగులేటి ఆదరణ పొందుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్న యువకుడు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయతుడు.

## మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష

### కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని మున్సిపాలిటీలకు సంబంధించి అన్ని వార్డుల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి మున్సిపాలిటీల్లో ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 30న పోలింగ్ స్టేషన్ల వారీగా డేటాను తిరిగి అమర్చాలని, 31న వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల సమాచారాన్ని పునర్వ్యవస్థీకరించి, అదే రోజు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల రోల్స్‌లో డేటాను చేర్చాలని సూచించారు. జనవరి 1న పేర్లు, చిరునామాలపై అభ్యంతరాలను స్వీకరించి, అనంతరం నోటీసు బోర్డులపై పోలింగ్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని తెలిపారు. జనవరి 5న మున్సిపాలిటీ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని, 6న జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారుల సమీక్ష అనంతరం జనవరి 10న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు మున్సిపాలిటీ కేంద్రాల్లోనే ఓట్ల లెక్కింపుకు అవసరమైన భవనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..!



**పాలేరు, డిసెంబర్ 30 (నినాదం):** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.పలు దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం దర్శించుకున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో భక్త రామదాసు మందిరంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి,శ్రీ వేణుగోపాలస్వామి,శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయాలలు భక్తులతో కిటకిటలాడారు. నేలకొండపల్లి మండలంలోని మంగాపురతండా లో జరిగిన ఏకాదశి వేడుకలలో సర్పంచ్ ధరావత్ అశోక్ రాణి దంపతలు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువు మాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యాక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ నాగరాజు, సోసైటీ మాజీ అధ్యక్షుడు ధరావత్ బాలాజీ, గోబ్రియానాయక్ తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరపురం దేవాలయంలో జరిగిన వేడుకలలో సర్పంచ్ దండా రంగయ్య.ఉప సర్పంచ్ రాసాల నవీన్,బొనగిరి కిరణ్.తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**పాలేరు, డిసెంబర్ 30 (నినాదం):** ముదిగొండ మండలం మాదాపురం గ్రామపంచాయతీ నూతన కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికైన ఉప్పునూరి నాగమణి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలు బోయిన సత్యవతి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 22000/. అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు. ఉప్పునూరి వెంకటరెడ్డి. 3 వార్డు మెంబర్ తంగేళ్ల ఉపేందర్.మాజీ సర్పంచ్ అంతటి రాములు. వీరారెడ్డి.గురవయ్య. సైదులు.నాగిరెడ్డి.ఉపేందర్. గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు చెక్..

### వారం రోజుల కిందట కాలిపోయిన బోరు..

### దగ్గరుండి రిపేర్ చేయించిన సర్పంచ్ లావుడ్యా పూర్ణ

### సర్పంచ్ లావుడ్యా పూర్ణ తొలి కార్యాచరణకు ప్రజల ప్రశంసలు



**కొత్తగూడెం, డిసెంబర్30(నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండా గ్రామంలో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీ సర్పంచ్ లావుడ్యా పూర్ణ తక్షణమే స్పందించి పరిష్కారం చూపారు. హనుమాన్ బస్తీ పరిధిలో మాలోత్ శ్రీను ఇంటి సమీపంలో ఉన్న వాటర్ బోర్ వారం రోజుల క్రితం కాలిపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వేసవి వేళ తాగునీటి కొరత గ్రామస్తులను ఆందోళనకు గురిచేసింది. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సర్పంచ్ లావుడ్యా పూర్ణ అధికారులతో మాట్లాడి, గ్రామ పంచాయతీ నిధులతో వెంటనే మరమ్మతులు చేపట్టించారు. తక్కువ సమయంలోనే వాటర్ బోర్‌ను రిపేర్ చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో హనుమాన్ బస్తీ ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. సర్పంచిగా ఎన్నికైన తర్వాత లావుడ్యా పూర్ణ చేపట్టిన ఇదే తొలి పని కావడం విశేషం. ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, హామీలను కార్యరూపంలో చూపిస్తున్న తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అధికార బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజల అవసరాలపై దృష్టి పెట్టడం అభినందనీయమని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల మౌలిక అవసరాలే నా తొలి ప్రాధాన్యం. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదు. సమస్య తెలిసిన వెంటనే పరిష్కారం చూపడమే నా లక్ష్యం. గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. సర్పంచ్ చర్యతో హనుమాన్ బస్తీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాగే గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. రేగళ్ల పెద్దతండా గ్రామంలో ప్రజాప్రతినిధి–ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచే దిశగా ఈ తొలి అడుగు నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి గణిత శాస్త్రమే ముఖ్యం

### జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం) :** మన దైనందిన జీవితంలో నిర్ణయాలు తీసుకోవడానికి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి సమస్య పరిష్కార నైపుణ్యాలను కచ్చితంగా సాధించడానికి ఉపయోగపడేది గణిత శాస్త్రమని జిల్లా మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ గణితఫోరం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండల స్థాయి గణిత ప్రతిభ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 225 మంది విద్యార్థులకుజిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీల కార్యక్రమం నిర్వహించినట్లు టి ఎం ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ వంటి రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు పునాది గణిత శాస్త్రమేనని పిల్లలు గణిత శాస్త్రాన్ని ఎంతో ఇష్టంగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ గణితం నిత్యజీవితంలో ఎంతో కీలకమని వ్యవస్థీకృత జీవితాన్ని అందించడంలో తార్కికంగా ఆలోచించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. తర్వాత 2025 రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కంజర్ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రాఘవాపురం గోపాలకృష్ణను గణితఫోరం తరపున సత్కరించారు. పిమ్మట జిల్లా గణిత టాలెంట్ టెస్టు ఫలితాలను ప్రకటించి క్యాష్ ప్రైజ్ , బహుమతులను ప్రధానం చేశారు. ఆయా విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 12 మంది విద్యార్థులు జనవరి 6 నాడు సిద్దిపేటలో జరిగే రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీల్లో పాల్గొంటారని టీఎంఎఫ్ అధ్యక్షులు టి కృష్ణ తెలిపారు.

**రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వివరాలు**

**ప్రభుత్వ జిల్లా పరిషత్ కేజీబీవీ విద్యార్థుల విభాగం, ఇంగ్లీష్ మీడియం**

1)ఎం. శ్రీనిధి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ఆర్మూర్

2) ఏ. సాయి తరుణ్ జెడ్పిహెచ్ఎస్ తల్వేద నందిపేట్

3) ఆర్. ప్రణతి జెడ్పిహెచ్ఎస్ కలిగోట్ జక్రాన్ పల్లి

**తెలుగు మీడియం**

1) జీవన్. జెడ్పిహెచ్ఎస్ హొన్నాజిపేట్ ధర్పల్లి

2) కె.రాహిత్య జెడ్‌పిహెచ్ఎస్ హొన్నాజిపేట్ ధర్పల్లి

3) ఎస్. నవనీత్ జడ్పిహెచ్ఎస్ బుస్సాపూర్ మెండోరా

**మోడల్ అండ్ రెసిడెన్షియల్ స్కూల్ విభాగం**

1) కె.నిహారిక టీజీఎమ్ఎస్ ఆర్మూర్

2) అఫియానాజ్ టీజీ ఎంఎస్ ఆర్మూర్

3) ఆర్.ఈక్షిత టీజీ ఎంఎస్ నందిపేట్

**ఉర్దూ మీడియం విభాగం**

1) సమ్రీన్ జెడ్పిహెచ్ఎస్ కోటగిరి

2) మిస్బా సమ్రిన్ జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్) ఆర్మూర్

3) నబిలాఫాతిమా జెడ్పిహెచ్ఎస్ కోటగిరి

ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ గౌరవాధ్యక్షులు కాంతారావు ప్రధాన కార్యదర్శి అశోక్ .ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాలకృష్ణ జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ రాష్ట్ర టీఎంఎఫ్ బాధ్యులు ఎం శ్రీనివాస్, రాంప్రసాద్, ఉపాధ్యాయ నాయకులు శ్రీకాంత్ ధర్మేందర్, రమేష్, సివిఆర్ నారాయణ, మైఖేల్, రాధ, కవిత, ప్రతాపరెడ్డి, మహేశ్వర్, రాజ్ కుమార్, జయసాగర్, దామోదర్, ఎం సురేష్ కుమార్ గణిత ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పోరాడితే విజయం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### క్రీడలు మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది

### విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయం తోనే విజయం సాధ్యం అవుతుంద ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహి స్తున్న ఈతరం క్లబ్, ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకే షనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావు పేట వ్యవసాయ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారి గా విజేతలకు, రన్నరఫ్ జట్టు లకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానంచే సి, ప్రోత్సాహక బహుమ తులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉంద ని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావా లని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుం దని తెలిపారు. క్రీడల ద్వారా జీవి తంలో ముఖ్యమైన పాఠాలు నేర్చు కోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుం దని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాల ని కలెక్టర్ సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉం దని అన్నారు.ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కా ర్యక్రమంలో కొణిజర్ల తహ సీల్దార్ అరుణ, ఉషాకిరణ్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి

### ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్

### రేగళ్ల పెద్దతండా గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ



**కొత్తగూడెం, డిసెంబర్ 30(నినాదం):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా పౌష్టికాహారం అందించాలని, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండాలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్‌రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. నూతనంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సమయానికి ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మంచి పౌష్టికాహారం అందుతున్నందున వారు పూర్తిగా చదువుపైనే దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం చలికాలం కొనసాగుతున్నందున పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, రాత్రి వేళల్లో విద్యార్థులు బయటకు రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. విషపూరిత క్రిమికీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏఎన్ఎంలకు అందజేసిన మెడికల్ కిట్లను పరిశీలించి, ఎవరైనా విద్యార్థులు అస్వస్థతకు గురైతే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వడ్డించే ముందు వార్డెన్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ముందుగా ఆహారం రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. విద్యార్థులు హెచ్ఎంకు తెలియజేయకుండా బయటకు వెళ్లరాదని, ఖాళీ సమయాల్లో కెరీర్ గైడెన్స్ చార్టులు పరిశీలించి భవిష్యత్తు లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్ణయించుకొని సిద్ధమవ్వాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పదవ తరగతి విద్యార్థుల్లో సబ్జెక్టుల పరంగా వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రాత్రి స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, వార్డెన్ కిషన్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గెలిచే... మొక్కులు చెల్లించే..





**పాలేరు, డిసెంబర్ 30 (నినాదం):** సర్పంచ్ గెలిస్తే...మొక్కులు చెల్లించుకుంటామని స్థానిక కాంగ్రెస్ నాయకులు మొక్కుకున్నారు.విజయం సాధించటంతో మంగళవారం ఆ మొక్కులు చెల్లించుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి త్రివేణి సర్పంచ్ గా గెలిపిస్తే తాము 101 కొబ్బరికాయలు కొడతామని స్థానిక నాయకులు బచ్చలకూరి నాగరాజు స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మొక్కుకున్నారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు అనుకున్నట్లుగా మొక్కులు చెల్లించారు.స్వామి వారికి పాల అభిషేకాలు చేశారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి,కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి, సబ్బయ్య.బాజా శ్రీనివాసరావు,షేక్ మైబు, సైదా,నజీర్,లాలు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో న్యూ ఇయర్ జోష్..

## అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, డిసెంబర్ 30 (నినాదం):** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం ప్రియులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయ సమయాన్ని పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, డిసెంబర్ 31 (బుధవారం), జనవరి 1 (గురువారం) తేదీల్లో రాత్రి 12 గంటల వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే, బార్లు, క్లబ్బులలో మద్యం సరఫరాను అర్ధరాత్రి 1 గంట వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణ సమయం కంటే అదనంగా రెండు గంటల పాటు విక్రయాలకు వెసులుబాటు కల్పించడం తో వేడుకల ఉత్సాహం మరింత పెరగనుంది. అయితే, ఈ సమయం పొడిగింపు కేవలం నిర్ణీత రెండు రోజులకు మాత్రమే వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.
వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్, ఎక్సైజ్ శాఖలు కఠిన చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలను ముమ్మరం చేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. పర్యాటక ప్రాంతాలు , ప్రధాన నగరాల్లో అదనపు బలగాలను మోహరించి, వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.



## తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ



**తిరుపతి, డిసెంబర్ 30 (నినాదం):** ఏపీ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. అటు తిరుమలలోనూ గత అర్ధరాత్రి నుంచే వైకుంఠ ద్వారాలు తెరుచుకోగా.. ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక తిరుపతిలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. అర్ధరాత్రి 1:35 గంటలకు ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు అన్ని వైపులా భక్తులతో కిక్కిరిసిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అదే విధంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం





**శ్రీశైలం, డిసెంబర్ 30 (నినాదం):** చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పించాలని శ్రీశైలం దేవస్థానం పాలకమండలి నిర్ణయించింది. అందులో భాగంగా మంగళవారం గిరిజనులైన చెంచులకు స్పర్శ దర్శనం కల్పించింది. ఉదయం 11 గంటలకు క్యూలైనులో నిలుచున్న చెంచులు స్వామివారిని నేరుగా దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. అంతేకాకుండా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని స్పర్శించి తన్మయత్వానికి లోనయ్యారని పేర్కొన్నారు. గిరిజనులకు స్వామివారిని మరింత చేరువ చేసే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తద్వారా వారికి స్వామివారి పట్ల భక్తి భావాలు మరింత పెంపొందుతాయని ఆకాంక్షించారు. అయితే ప్రతి నెలలో ఒక రోజు ఎంపిక చేసి చెంచులను స్పర్శ దర్శనం కల్పించనున్నామని వెల్లడించారు. తద్వారా ఆ రోజు వారికి ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ సహకారంతో దర్శనానికి వచ్చే గిరిజనులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వారికి ప్రయాణ వసతి, తిరుగు ప్రయాణ ఏర్పాట్లు కూడా ఉంటాయని ప్రకటించారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



**కడప, డిసెంబర్ 30 (నినాదం):** బస్సులు.. బస్టాండుల్లో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాను కడప పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కడపలో ఇటీవల చోరీ ఘటనలు పెరిగిపోయాయి అన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా ఉండే బస్సులు, బస్టాండుల్లో దొంగతనలు జరుగుతున్నాయన్నారు. ఫిర్యాదులు అందుకున్న పోలీసులు గత కొంత కాలంగా నిఘా పెంచారన్నారు. ఈ క్రమంలో ముఠా సభ్యులను అరెస్టు చేశారని తెలిపారు. కడపలో చోరీలకు పాల్పడుతున్న 9 మందిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.75 లక్షలు విలువ చేసే బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే నిందితులంతా తూర్పు గోదావరి జిల్లాకు చెందినవారని తెలియజేశారు. కడపలోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వారిపై కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి రెండు వారాల్లో బాధితులకు అందజేస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి చోరీలకు పాల్పడకుండా నిందితులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. అందులో భాగంగా ముగ్గురిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఎస్పీ ప్రకటించారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
### భారీగా తరలివచ్చిన ప్రముఖులు
### సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం



**తిరుపతి, డిసెంబర్ 30 (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించు కున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.


## కుటుంబ సమేతంగా తిరుమలకు రేవంత్ రెడ్డి

### శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సిఎం



**తిరుపతి, డిసెంబర్ 30 (నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలను సందర్శించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారిని రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు రేవంత్ కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య, బిడ్డా అల్లుడు, మనవడితో కలసి ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం వారికి పూజారులు శ్రీనివాసుడి తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు సాధారణ భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఏకాదశి సందర్భంగా ద్వార దర్శనం కోసం భారీగా తిరుమలకు చేరుకున్నారు. తండోపతండాలుగా వస్తున్న భక్తులతో తిరుమల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల తాకిడికి తగినట్లుగానే అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలూ కల్పించారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం



**అమరావతి, డిసెంబర్ 30 (నినాదం):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పనులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వర్చువల్ గా పాల్గొనగా.. శంకరగుప్తంలో నిర్వహించిన ప్రత్యక్ష కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, జిల్లా కలెక్టరుతో పాటు జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు. అయితే మొంథా తుఫాను కారణంగా కోనసీమ ప్రాంతంలోని డ్రెయిన్ సరిగ్గా పని చేయలేదు. దీంతో కొబ్బరి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. శంకరగుప్తంలోని కొబ్బరి రైతులు ఎంతగానో నష్టపోయారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం స్వయంగా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి కొబ్బరి రైతులను పరామర్శించారు. వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులను నేడు వర్చువల్‌గా ప్రారంభించారు.
రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో కూటమి ప్రభుత్వం శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులను చేపడుతోంది. ఈ ఆధునీకరణ పూర్తైతే వర్షకాలంలో నీరు నిల్వదు. తద్వారా వేల ఎకరాల్లో సాగవుతున్న కొబ్బరి, ఇతర పంటలకు కూడా రక్షణ లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. రైతు కష్టాలను అర్థం చేసుకొని కేవలం 35 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకున్న డిప్యూటీ సీఎంకు, ఆయనకు సహకరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు స్థానిక నాయకులు, కొబ్బరి రైతులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## మదనపల్లెలో కలపడం వల్ల ఎలాంటి లాభం లేదు

**అమరావతి, డిసెంబర్ 30 (నినాదం):** అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను చేస్తూ.. అందులో రాయచోటిని కలపడం వల్ల తమ ప్రాంత ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఎన్ఆర్ఐ టీడీపీ అధికార ప్రతినిధి చెంచు వేణుగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాయచోటి ప్రజల తరపున తన గళాన్ని ఆయన విప్పారు. రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా అయినా ఉంచాలని.. లేదా కనీసం రెవెన్యూ డివిజనుగా అయినా కొనసాగించాలన్నారు. అది కూడా కుదరని పక్షంలో ఉమ్మడి కడప జిల్లాలోనే ఉంచాలన్నారు. మదనపల్లెతో మమేకం చేయడం వల్ల ప్రాంత ప్రజలు నష్టపోతారని పేర్కొన్నరు. ఎన్నికల సమయంలో వేల మంది సాక్షిగా రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామనే హామీని పార్టీ తరపున ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతే ప్రజలను, కార్యకర్తలను మోసం చేసినట్లు అవుతుందని అన్నారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయం తమకెంతో మనోవేదన కలిగిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రాంత ప్రజలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయచోటి ప్రజలకు భరోసానివ్వకుండా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ఇదే పరిస్థితి ఉంటే రాయచోటిలో పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పార్టీలో గ్రూప్ రాజకీయాలు, నాయకుల కుమ్ములాటల వల్ల తమ ప్రాంత కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నిర్ణయంతో పార్టీ ప్రజల నమ్మకంతో పాటు.. ప్రాంతంలో ఉనికి కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేవారు. ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని.. నిర్ణయంపై మరోమారు ఆలోచించాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లకు విన్నవించారు.

# డ్రైవర్ రాయుడు హత్య కేసు..

## శ్రీకాళహస్తిలో చెన్నై పోలీసుల విచారణ

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 30 (నినాదం):** సంచలనం సృష్టించిన డ్రైవర్ రాయుడు హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జనసేన బహిష్కృత నాయకులు, శ్రీకాళహస్తి మాజీ ఇంచార్జ్ కోట వినుత, ఆమె భర్త చంద్రబాబుల నేతృత్వంలో ఈ హత్య జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో కోట వినుతకు మద్రాస్ చీఫ్ సెషన్స్ కోర్టు గత కొద్ది నెలల క్రితం బెయిల్ మంజూరు చేసింది. అయితే ప్రతిరోజు ఉదయం 10 గంటలలోపు సీ3 సెవెన్ వెల్స్ పోలీసు స్టేషన్‌లో సంతకం చేయాలని షరతు విధించింది. ఈ క్రమంలో కేసును చెన్నై సెవెన్ వెల్స్ పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో భాగంగా కోట వినుత ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జనసేన కార్యకర్తలు పేట చంద్ర, పేట చిరంజీవిలను పోలీసులు విచారిస్తున్నారు. అయితే మృతుడు రాయుడు మరణానికి ముందు తీసుకున్న ఒక సెల్ఫీ వీడియో ఇప్పుడు ఈ కేసులో అత్యంత కీలకంగా మారింది. ఆ వీడియోలో రాయుడు తన ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పును వివరిస్తూ.. పేట చంద్ర, పేట చిరంజీవిల పేర్లను స్పష్టంగా ప్రస్తావించడం రాజకీయంగా కూడా పెను దుమారం రేపుతోంది.

**కోట వినుత సంచలన ఆరోపణలు**

ఈ క్రమంలో కోట వినుత పోలీసుల ఎదుట సంచలన ఆరోపణలు చేశారని తెలుస్తోంది. ఈ హత్య వెనుక కేవలం తమ ప్రమేయమే కాకుండా, స్థానిక టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హస్తం కూడా ఉందని ఆమె వాదించారని సమాచారం. పేట చంద్ర, చిరంజీవిలు టీడీపీ నాయకులతో కుమ్మక్కై తమను రాజకీయంగా దెబ్బతీయడానికి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారని తెలియవస్తోంది. అయితే రాయుడు సెల్ఫీ వీడియోలో వెల్లడించిన అంశాల ప్రకారం.. కోట వినుత దంపతుల వ్యక్తిగత విషయాలను సేకరించాలని కొందరు ప్రత్యర్థులు తనకు డబ్బు ఆశ చూపారని, ఆ విషయాలు వినుతకు తెలియడంతోనే తనను చంపేందుకు ప్లాన్ చేశారని పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం చెన్నై పోలీసులు సెల్ఫీ వీడియోలోని ఆధారాలను, వినుత ఆరోపణలను బేరీజు వేస్తూ నిందితులను విచారిస్తున్నట్లు పోలీసుల సమాచారం.



# రాజోలుకు వెళ్లిన నాచారం పోలీసులు

**రాజోలు, డిసెంబర్ 30 (నినాదం):** ఇల్లు అద్దెకు ఇచ్చిన పాపానికి ఓ మహిళ ప్రాణం బలిగొన్నాడు ఓ క్యాబ్ డ్రైవర్. అంతేకాకుండా ఆమె మృత దేహాన్ని ఏపీలోని గోదావరిలో పడేశారు. ఈ అమానుష ఘటనపై నాచారం పోలీసు స్టేషనులో మిస్సింగ్ కేసు నమోదు కాగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే అది మిస్సింగ్ కేసు కాదని మర్డర్ కేసు అని పోలీసుల విచారణలో తేలింది. మల్లాపూర్ బాబానగర్ కు చెందిన సూరెడ్డి సుజాత (65)ను నివాసంలో అద్దెకు వచ్చిన యువకుడు హత్య చేయించినట్లు వెల్లడైంది. నిందితుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పేరవలి మండలంకు చెందిన ఎం.అంజిబాబుగా పోలీసులు గుర్తించారు. నిందితుడితో పాటు అతనికి సహకరించిన పేరవలి మండలంకు చెందిన యువరాజు (18), అమలాపురం మండలానికి చెందిన దుర్గారావు (35) ను నాచారం పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో నిందితులు చెప్పిన విషయాల పట్ల పోలీసులు విస్మయం వ్యక్తం చేశారు. బంగారం కోసం ఇంటి యజమానిని హత్య చేసినట్లు నిందితులు వాంగ్మూలం ఇచ్చారని పోలీసులు పేర్కొన్నారు. అయితే హత్యానంతరం మృత దేహాన్ని తమ వెంట తెచ్చుకున్న కారులో తీసుకెళ్లి రాజోలు వద్ద గోదావరి నదిలో పారేసినట్లు తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన నాచారం పోలీసులు రాజోలు చేరుకొని సుజాత మృతదేహాన్ని గాలిస్తున్నారు. స్థానిక పోలీసుల సహకారంతో నాచారం సీఐ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే గాలింపులో సుజాత మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు వెల్లడించారు.




## ఏపీ హైకోర్టు కీలక తీర్పు..

### గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లు కొట్టివేత



**అమరావతి, డిసెంబర్ 30 (నినాదం):** ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ నోటిఫికేషన్‌లో మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారులకు రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక రోస్టర్ పాయింట్లపై దాఖలైన అనుబంధ పిటిషన్లపై ఇవాళ ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేస్తున్నట్లుగా స్పష్టం చేసింది. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష 2025, ఫిబ్రవరి 23న జరగాల్సి ఉంది. డిసెంబరులో విడుదలైన నోటిఫికేషన్‌లో హారిజాంటల్ రిజర్వేషన్ పాయింట్లు కేటాయించడం చట్టవిరుద్ధమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు వ్యతిరేకమని ఆరోపిస్తూ మొత్తం నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. ఫిబ్రవరి 20, 2025న జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఆ అనుబంధ పిటిషన్లను కొట్టివేశారు. పరీక్ష షెడ్యూల్ ప్రకారమే జరగవచ్చని, అయితే ఫలితాలు పెండింగ్‌లో ఉన్న ప్రధాన పిటిషన్ల తీర్పుకు లోబడి ఉంటాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం మరోసారి ఆ అనుబంధ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం వాటిని కొట్టివేస్తున్నట్లుగా తీర్పును వెలువరించింది.

## ఆత్మహత్య ఘటనలో రెండు మృతదేహాలు లభ్యం



**నంద్యాల, డిసెంబర్ 30 (నినాదం):** నంద్యాల జిల్లా గడివేముల మండలంలోని మంచాలకట్ట ఎస్ఆర్బీసీలో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు ఎల్లా లక్ష్మి (23), వైష్ణవి (3) గా పోలీసులు గుర్తించారు. వారి మృతదేహాలను ఎస్డీఆర్ఎఫ్ బృందం వెలికి తీసింది. డిసెంబర్ 28న కుటుంబ కలహాలతో పిల్లలను కాల్వలో తోసి తాను కూడా దూకి ఎల్లా లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఆర్బీసీలో మూడు రోజుల పాటు వారి మృతదేహాల కోసం గాలింపు కొనసాగింది. మరో చిన్నారి సంగీత కోసం బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం డిసెంబరు 28న వండుట్ల గ్రామానికి చెందిన ఎల్లా లక్ష్మి తన మూడు నెలల చిన్నారి సంగీతను, మూడేళ్ల చిన్నారి వైష్ణవితో ఆదివారం సాయంత్రం ఎస్ఆర్బీసీలో దూకింది. దీంతో గడివేముల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆదివారం అర్ధరాత్రి వరకు వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం కూడా గాలింపును కొనసాగించారు. ఎస్డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది, నాటుపడవలు, గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. డ్రోన్ సహాయంతో కాలువ ప్రాంతాన్ని జల్లెడపట్టారు. మంగళవారం ఉదయం చేపట్టిన గాలింపు చర్యల్లో లక్ష్మితో పాటు కుమార్తె వైష్ణవి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో చిన్నారి సంగీత మృతదేహం కోసం గాలింపును కొనసాగిస్తున్నారు.

## తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు

### స్వర్ణరథంపై ఊరేగిన మలయప్పస్వామి



**తిరుమల, డిసెంబర్ 30 (నినాదం):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. భక్తుల కిటకిట, విఐపిల రాకతో తిరుమల సందడిగా మారింది. కుసుమాల సువాసనలు, పరిమళాలతో అంతగా శోభాయ మానంగా ఉంది. పూల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. దీనికితోడు గోవింద నామస్మరణాలతో ఆధ్మాత్మికత ఉట్టిపడుతోంది. స్వామి దర్శనం కాకున్నా మాడవీధుల్లో భక్తులు సందడిగా కనిపించారు. ఈ క్రమంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. దీంతో స్వర్ణరథం వద్ద కోలాటాలు, భజనలు, హారతలు ఆకట్టుకున్నాయి. మరోవైపు ఉత్తర ద్వార దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. దీంతో కొండపై రద్దీ నెలకొంది.

## మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చాం



**అమరావతి, డిసెంబర్ 30 (నినాదం):** ఈ ఏడాది మహిళ, శిశు సంక్షేమ శాఖల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అందులో భాగంగా మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చాం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 5వేల మినీ అంగన్వాడీలను అప్ గ్రేడ్ చేశామన్నారు. అంతేకాకుండా అంగన్వాడీలకు సెల్ ఫోన్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు మెరుగైన సేవలు అందించడానికి పాత 4జీ ఫోన్ల స్థానంలో 5జీ స్మార్ట్ ఫోన్లను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. తద్వారా క్షేత్ర స్థాయి నివేదికలు వేగవంతమవుతాయని, గర్భిణిలు, తల్లులు, పిల్లలకు సేవలు సమర్థవంతంగా అందుతాయని వివరించారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా రహదారుల సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. తద్వారా గర్భిణులు, అనారోగ్యంతో బాధపడే వారు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఇబ్బందులను తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతవాసులు సౌకర్యవంతమైన రోడ్డు ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. అందులో భాగంగా గిరిజన రైతుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఐటీడీఏలకు రూ.13.70 కోట్ల నిధులను విడుదల చేశామన్నారు. 9 ఐటీడీఏల పరిధిలో ట్రైకార్ రుణాలను పునరుద్ధించామన్నారు. గిరిజన రైతులకు 90 శాతం భారీ సబ్సిడీతో ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, ట్రక్కులు, ఆయిల్ ఇంజిన్లు, టార్పాలిన్లు పంపిణీ చేయనున్నామని ప్రకటించారు. అంతేకాకుండా పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం కల్పించేందుకు గోకులాలు మంజూరు చేస్తున్నా కీలక నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న 2026లో మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని ప్రకటించారు.

సంపాదకీయం

# రైతులకు కలిసి రాని కాలం

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెల్లించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కొనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# భారత దేశ సామాజిక సమస్య... బాల కార్మిక వ్యవస్థ

భారత దేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 12.59 మిలియన్ల బాల (చైల్డ్ లేబర్) కార్మికులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడిగా దేశంలోని బాల కార్మికులలో 14.7 శాతంతో ఏడవ స్థానంలో ఉన్నారు. బాలల హక్కుల కార్యకర్తలను అనుసరించి బాల కార్మికులు అన్ని సామాజిక వర్గాల్లో ఎక్కువగానే ఉన్నారు. బాల కార్మిక చట్టాలు వివిధ దేశాలలో సరైన రీతిలో అమలు పరచడం లేదు. భారతదేశంలోని రాష్ట్రాల్లో కూడా అదేవిధంగా పరిస్థితి ఉంది. ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి ప్రజాస్వామ్య దేశం గానే కాకుండా ఎక్కువ బాల కార్మికులు ఉన్న దేశంగా గుర్తించబడింది. దేశంలో పెరుగుతున్న పేదరికానికి బాల కార్మికుల సంఖ్య పెరగడం ఒక సూచిక చెప్పవచ్చు.





ఏడు నుండి 14 సంవత్సరాల వయసున్న బాల బాలికలు ప్రతిరోజు దాదాపు 14 నుంచి 16 గంటల వరకు కష్టపడవలసి వస్తుంది. బాలలు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరమైన పరిశ్రమలు గనులు, టపాకాయలు, మరియు ఇటుకల తయారీ పనులు చేస్తుండగా పట్టణ ప్రాంతాల్లో కుట్టు మరియు ఎంబ్రాయిడరీ పనితోపాటు ఇళ్లలో పని వారిగా ఉంటున్నారు. తెలంగాణలో బాల కార్మికులు: ప్రపంచీకరణ విధానాలకు తెలంగాణ ఒక ప్రయోగశాలలుగా మారింది. సరళీకరణ విధానాల అమలు తర్వాత గ్రామీణ విద్య ,ఆరోగ్యం మరియు ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాజకీయ సంకల్పం లేని కారణంగా తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి ప్రణాళిక సంబంధం లేనిదిగా మారింది. రాష్ట్రంలోని పాలకుల నిర్లక్ష్యం ప్రాంతీయ అసమానతల వల్ల కొన్ని జిల్లాలు పూర్తిగా కరువు కాటకాలలో చిక్కుపోయాయి. ఉపాధి కోసం వలస వెళ్లడంతో మహబూబ్నగర్ జిల్లా ప్రధానంగా ఉంది. ఇలా వలస వెళ్లిన కుటుంబాలలోని పిల్లలు అనేక కష్టాలను ఎదుర్కొంటూ కనీసం విద్యను కూడా సాగించలేని దుస్థితిలో ఉన్నారు. గనులతో పారిశ్రామికీకరణ విధానాలు వ్యవసాయ భూములు నిస్సారంగా మారుస్తున్నాయి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి 60% వాటా ఉంది. ప్రస్తుతం మౌలిక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉండగా రైతుల ఆత్మహ త్యల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. పేదరికం ఆర్థిక విధానాలు విద్యా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం కారణంగా రాష్ట్రంలో బాల కార్మికులుగా మారడం జరుగుతుంది. ఇటీవల కేంద్ర మంత్రివర్గం ప్రమాదకర పరిశ్రమలలో బాల కార్మికులను పూర్తిగా నిషేధం విధించడంతో పాటు కుటీర పరిశ్రమలలో కొంతవరకు పనిచేయడానికి అంగీకారం తెలిపింది. ఈ రకమైన విధానం వల్ల బాలల హక్కుల విషయంలో గందరగోళం తలెత్తింది. తెలంగాణ ప్రాంతంలో బాల కార్మికుల సంఖ్య మూడు దశలో ఉంది మహబూబ్నగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ సగటు కంటే అధికంగా బాల కార్మికులు ఉన్నారు. నల్గొండ మెదక్ నిజామాబాద్ జిల్లాలో జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నారు. వరంగల్ ఖమ్మం జిల్లాలో జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లల సంఖ్య సుమారు 6,6 ,97 525 గా ఉన్నారు. వీరిలో పనిచేస్తున్న పిల్లల సంఖ్య 3,7 25 82 గా అంటే మొత్తం పిల్లల జనాభాలో 5.56 శాతంగా ఉన్నారు. బాల కార్మికుల అనగా అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం బాల్యం సామర్థ్యాలు గౌరవం నష్టపోయిన పిల్లలు శారీరక మరియు మానసిక అభివృద్ధికి అపాయం జరిగితే వారిని బాల కార్మికులుగా నిర్వచించింది. పిల్లల మానసిక భౌతిక సామాజిక లేదా నైతిక అంశాల్లో ప్రమాదం కాని అపాయం కాని జరగడం పాఠశాలకు వెళ్లడానికి అవకాశాలు లేకపోతే పాఠశాలను మధ్యలోనే వదలాల్సి వచ్చినప్పుడు పాఠశాలలతో పాటు ఇతర పనుల భారం పడినప్పుడు బాల కార్మికుడిగా గుర్తిస్తారు. బాల కార్మిక నిర్మూలనకు ప్రభుత్వ చర్యలు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఎం.వి ఫౌండేషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం బాల కార్మికులు4,00,000 గా ఉన్నారు ముఖ్యంగా ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు సుమారు 14 నుండి 16 సంవత్సరాలకు వయసు వరకు ప్రతిరోజు ఉత్పత్తి పరిశ్రమలలో దేశవ్యాప్తంగా పనిచేస్తున్నారు. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 40 శాతం వరకు పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్నారు. ఈ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ఎం వి ఎఫ్ లాంటి ఉత్తర స్వచ్ఛంద సంస్థలకు ఇతోధికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వ్యవసాయం వంటి పనులు దేశ పౌల్ట్రీ ఫారాలు మానవ విక్రయ దుకాణాలు ఆటోమొబైల్ రిపేర్ కేంద్రాలు ఫైర్ వర్క్స్ మద్యం వంటి విభాగాల్లో కూడా పనిచేసే బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ విధంగా బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలతో బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడానికి కృషి చేస్తున్నారు.

-పందిరి శ్రీనివాసులు ఎంఏ(జాగ్రఫీ) బిఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిహెచ్‌డీ(జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

**ఏ పంట పండించినా అందని గిట్టుబాటు**

**రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన**



**అమరావతి,డిసెంబర్30(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండించినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్-ఆంధ్రా ఫుడ్-గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది. డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్పిడి పాటించాలని చెప్తున్నారు. అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా॥స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేదు. ల్లతు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఐ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయట పెట్టలేదు. సహకార రంగంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి. నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ ఛేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

# దారి తప్పుతున్న కుటుంబ విలువలు



మన నేటి సమాజంలో రోజులు గడిచేకొద్దీ ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. ఆ మార్పులకు అనుగుణంగా మనుషులు మారుతు జీవితాలను గడిపేస్తున్నారు.కానీ ఇందులో గమనించాల్సిన విషయం మార్పు అనేది మానవ సంబంధాలు, కుటుంబ విలువలు మరియు వ్యక్తిగత జీవితాలపై ఏమేర ప్రభావం చూపుతుంది అనేది చాలా ముఖ్యం.నేటి ప్రస్తుత కాలంలో ప్రతి ఒకరిపై అతి తీవ్రంగా ప్రభావం చూపుతున్నా వాటిలో ప్రధానమైనది ఇంటర్నెట్.ఈ ఇంటర్ నెట్ అనేది అనేక విధాలుగా ఫేస్బుక్, వాట్సాప్, ఇన్ స్టా గ్రామ్ ఇలా వివిధ రూపాల్లో మన ముందు ఉంది. దీనినే సోషల్ మీడియా అని గొప్పగా పిలుస్తారు.నేటి ప్రస్తుత కాలంలో ఇంటర్ నెట్ మోసాలకు బలి అవుతున్నా అమాయకులు ఉన్నారు. మరియు మరికొందరు దానిని ఆసరాగా చేసుకుని వింత కోరికలతో కుటుంబ విలువలను తుంగలో తొక్కి ఊహకందని ఊహల లోకంలో విహరిస్తున్నా వారు ఉన్నారు. సోషల్ మీడియాకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోగా, మానవ సంబంధాలను, ఎంతో గొప్పనైనా కుటుంబ విలువలను మంటకలుపుతున్నా సంఘటనాలు మనం చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా కొన్ని సంఘటనలు చూస్తే సభ్యసమాజం తల దించుకునే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు యువతపై ప్రభావం చూపిన అంతర్జాలం నేడు హద్దులు దాటి కుటుంబం,పిల్లలు, కుటుంబ బాధ్యతలు ఉన్న కొందరి వివాహితులను సైతం ప్రభావితం చేసింది.ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనాలు నివ్వెరపోయెలా ఉన్నాయి. ఫేస్బుక్ లో అపరిచిత వ్యక్తులతో పరిచయం వివాహేతర సంబంధంగా మారి కట్టుకున్నా భర్తలను మరియు కన్న పిల్లలను సైతం చంపడం మరియు పరిచయం అయిన వ్యక్తితో అవసరాలను తీర్చుకున్నాక అదే వ్యక్తిని మట్టు పెట్టడం అనేది సమాజం, కుటుంబ విలువలు తీరు దారి తప్పాయాని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.వివాహం అయినా తరువాత భర్త అనే వాడు సంపాదన, ఉద్యోగం, కుటుంబ భారం, ఖర్చులు, పిల్లలు ఇలా ఎన్నో బాధ్యతలతో సతమతవుతుంటాడు. కానీ తనతో జీవితం పంచుకోవడానికి వచ్చి అన్ని తనే అని చెప్పి చివరికి కడతేర్చే పరిస్థితికి కారణాలు ఏంటి అని ఆలోచించాల్సిన అవసరం నేడు దాపురించింది. ముఖ్యంగా పెళ్లి అయిన కొందరు ఆడవాళ్లు కూడా వారి అవసరాలకు అనుగుణంగా నేటి కాలంలో సోషల్ మీడియా వినియోగంలో ముందున్నారు. సోషల్ మీడియా కానీ ఇంటర్ నెట్ కానీ వినియోగించడం తప్పు అని ఎవరూ అనట్లేదు. కాకపోతే దానిని వినియోగించే తీరు మారాలి. అందుబాటులో ఉందికదా అని హద్దుల దాటి మానవతా విలువలను, కుటుంబ బాధ్యతలను పాతరేస్తూ ఎంతో గొప్ప జీవితాలను నాశనం చేసుకోకుండా చూసుకోవాలి. కుటుంబం, పిల్లలు, బాధ్యతలు, సమాజం, ఇలా ఎన్నో హద్దులు ఉన్న వాటిని దాటుకుని కొందరి వివాహిత స్త్రీల ఆగడాల సంఘటనలు ఒకరకంగా భయాన్ని తలపించేలా ఉన్నాయి అనడంలో సందేహం లేదు.కుటుంబంలో భార్యా భర్తల మధ్య సఖ్యత, అన్యోన్యత ఉండేలా చూసుకోవాలి.వీలైనంత ఎక్కువ సమయం కుటుంబంతో గడిపేలా చూసుకోవాలి.ఏది ఏమి అయినా మానవ సమాజంలో బ్రతుకుతున్నామనే ఆలోచనను మరిచిపోకూడాదు.మనిషిగా మన దగ్గర ప్రేమ, అనురాగం,ఆపాయ్యత, అనే గొప్ప విలువలతో పాటు ఉన్నతమైన చదువు సంస్కారం ఉన్నాయి.కానీ నేడు అలాంటి వాళ్లలో చాలా మంది సోషల్ మీడియా వేదికగా వింత కోరికలతో కుటుంబాలను నాశనం చేసుకోవడం బాధాకరం. సాంకేతికత, విజ్ఞానం రోజులు మారే కొద్దీ పెరుగుతూనే ఉంటుంది.అది కేవలం మనం జీవితంలో ఉన్నత స్థాయి చేరడానికి తప్ప మనిషి మూలాలను మరిచి వికృత చెష్టలతో కాలం వృథా చేయడానికి కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

-వంశీకృష్ణ గౌడ్.బండి
సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం
రాష్ట్ర యూత్ ఉపాఉ
జయశంకర్ జిల్లా
9550837962

# 2026 - ఆశావహ సంవత్సరానికి ఆహ్వానం !

భారతదేశ జనాభా నేడు 146 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని "యువ భారత్" అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14 ఏండ్ల లోపు జనాభా 24%, 25 ఏండ్ల లోపు జనాభా 50%, 35 ఏండ్ల లోపు జనాభా 65% నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్‌కు మాత్రమే స్వంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన యువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవసరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచి పోరాదు

**ఆర్థిక అసమానతలు పెరుగుతున్న వేళ:**

వాతావరణ మార్పులు కొనసాగుతున్న వేళ భారత ఆర్థిక గమనం మందగించడంతో పాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానవతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్న వేళ 2026 సంవత్సరం అయినా మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సల పథకాలు అందించాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటు మధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడం కూడా కొంత కలవరపెడుతున్నది. వేతనాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగి పోతున్నారు. రానున్న ఫిబ్రవరి-2026 కేంద్ర బడ్జెట్‌లోనైనా కొంత ఉపశమనం లభిస్తుందని పేదలు, సంపన్న వర్గాలు ఆశ పడుతున్నాయి. 2026లో తీసుకోవలసిన ఆర్థిక చర్యల్లో కొన్నింటిని గుర్తించి ప్రాధాన్యతాక్రమంలో సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సమతుల్యత పాటిస్తూ ఆశావహ అడుగులు వేయాలని నిపుణులు కోరుతున్నారు.

**ఉద్యోగ, ఉపాధుల కల్పన ఆధార సబ్సిడీ పథకాలు:**

నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థిక వెసులుబాటు లేదా సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మికవర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగక పోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30 శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంలో పాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి.

**నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేయాలి:**

యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో నైపుణ్య విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనే రేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడడం మరువరాదు.

-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## జ్ఞానోత్సవం ముగిసింది...

# పఠన సంస్కృతి మిగిలింది

**అక్షర సంస్కృతికి అద్దం పట్టిన హైదరాబాద్ పుస్తక మేళా**

**పఠనం తగ్గలేదని రుజువు చేసిన పుస్తక పండుగ**




హైదరాబాద్ నగరం మరోసారి పుస్తకాల పండుగతో పులకరించింది. 2025 సంవత్సరంలో మరోసారి పుస్తక ప్రేమికుల రాజధానిగా నిలిచింది. 2025 హైదరాబాద్ బుక్ ఫేర్ విజయవంతంగా ముగిసింది.ఆధునిక సాంకేతిక యుగంలో చదువుకునే అలవాటు తగ్గిపోతుందన్న ఆందోళనల నడుమ, హైదరాబాద్ బుక్ ఫేర్ 2025 పుస్తకం ఇంకా జీవంతంగా ఉందని, పాఠకుడితో దాని అనుబంధం చెక్కుచెదర లేదని బలంగా చాటి చెప్పింది. పదిరోజులకు పైగా సాగిన ఈ జ్ఞానోత్సవం వేలాది పాఠకులను, రచయితలను, ప్రచురణ కర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ పుస్తక పండుగ నగర సాంస్కృతిక జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచి విజయవంతంగా ముగిసింది.ఈ ఏడాది బుక్ ఫేర్ నిర్వహణకు ముందే విశేష ఆసక్తి నెలకొంది. గత అనుభవాల ఆధారంగా ప్రాంగణాన్ని విస్తరించడం, స్టాళ్ల సంఖ్యను పెంచడం, భద్రతా ఏర్పాట్లు చేయడం వంటి చర్యలు చేపట్టారు. ఫలితంగా సుమారు 350 నుంచి 380 మధ్యలో స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో మెజారిటీగా తెలుగు పుస్తకాల స్టాళ్లే ఉండటం విశేషం. సుమారు 60 శాతం పైగా స్టాళ్లు తెలుగు ప్రచురణ కర్తలకు కేటాయించబడటం, తెలుగు పుస్తక మార్కెట్ ఇప్పటికీ బలంగా ఉందన్న వాస్తవాన్ని ప్రతిబింబించింది. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, తమిళం, కన్నడ భాషల పుస్తకాలూ సముచితంగా దర్శనమిచ్చాయి. ముఖ్యంగా ఉర్దూతెలుగు ద్విభాషా పుస్తకాలు, అనువాద గ్రంథాలు ఈసారి ఎక్కువగా కనిపించాయి. పుస్తకాల పరంగా ఈ బుక్ ఫేర్ ఒక విశాలమైన జ్ఞాన ప్రదర్శనగా నిలిచింది. సాహిత్య గ్రంథాలతో పాటు చరిత్ర, రాజకీయాలు, సమాజ శాస్త్రం, ఆర్థికం, తత్వ శాస్త్రం, బాల సాహిత్యం, మహిళా అధ్యయనాలు, దళిత-బహుజన రచనలు, జీవిత చరిత్రలు, స్మృతి గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలు పెద్ద సంఖ్యలో విక్రయమయ్యాయి. తెలంగాణ చరిత్ర, స్వరాష్ట్ర ఉద్యమం, భాషా-సాంస్కృతిక వారసత్వంపై వచ్చిన కొత్త పుస్తకాలకు పాఠకులు ప్రత్యేక ఆసక్తి చూపించారు. ప్రచురణకర్తల అంచనాల ప్రకారం ఈసారి బుక్ ఫేర్‌లో సుమారు 12 నుంచి 15 లక్షల పుస్తకాలు విక్రయమైనట్లు తెలుస్తోంది. మొత్తం వ్యాపార పరిమాణం దాదాపు 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు చేరినట్లు అంచనా వేస్తున్నారు. ఇది గత ఏడాదితో పోలిస్తే సుమారు 15 నుంచి 20 శాతం వృద్ధిగా భావించవచ్చు.పాఠకుల హాజరు ఈ బుక్ ఫేర్‌కు ప్రధాన బలం. రోజుకు సగటున 50 వేల మందికి పైగా పాఠకులు బుక్ ఫేర్‌ను సందర్శించగా, శనిఆదివారాల్లో ఈ సంఖ్య లక్షను దాటింది. మొత్తం మీద 8 నుంచి 10 లక్షల మంది పాఠకులు బుక్ ఫేర్‌కు వచ్చారని నిర్వహణ వర్గాలు వెల్లడించాయి. వీరిలో విద్యార్థులు, యువత శాతం గణనీయంగా ఎక్కువ. పాఠశాలలు, కళాశాలలు ప్రత్యేకంగా విద్యార్థులను బుక్ ఫేర్‌కు తీసుకు రావడం వల్ల, ఈ పుస్తక పండుగ ఒక విద్యా అనుభ వంగా మారింది. పిల్లలు బాల సాహిత్య విభాగాల వద్ద గుమిగూడటం, యువత సమకాలీన రచనలపై ఆసక్తి చూపడం భవిష్యత్ పఠన సంస్కృతికి ఆశాజనక సంకేతంగా నిలిచింది.రచయితల భాగ స్వామ్యం ఈ ఏడాది మరింత విస్తృతంగా కనిపించింది. ఈ ఏడాది నిర్వహణలో అనేక సానుకూలాంశాలు కనిపించాయి. ముఖ్యంగా పాఠకుల సంఖ్య గత సంవత్సరాల కంటే పెరగడం గమనార్హం. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరుకావడం పుస్తక సంస్కృతికి శుభ సూచకం. పాఠశాలలు %-%కళాశాలల నుండి సమూహాలుగా వచ్చిన విద్యార్థులు పుస్తకాల కొనుగోలు, రచయితలతో సంభాషణల ద్వారా జ్ఞానానుభవాన్ని పొందారు. సుమారు 300 మందికి పైగా రచయితలు వివిధ రోజుల్లో బుక్ ఫేర్‌కు హాజరై పాఠకులతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. పుస్తకావిష్కరణలు, సంతక కార్యక్రమాలు, చర్చావేదికలు పాఠకులను ఆకట్టుకున్నాయి. సీనియర్ రచయితల అనుభవాలు, కొత్త తరం రచయితల ఆలోచనలు ఒకే వేదికపై కలవడం తెలుగు సాహిత్యానికి కొత్త దిశను సూచించింది. ముఖ్యంగా సమకాలీన సామాజిక సమస్యలు, రాజకీయ పరిణామాలు, భాషా ఉద్యమా లు, మహిళా దృక్కోణాలు వంటి అంశాలపై జరిగిన చర్చలు బుక్ ఫేర్‌ను కేవలం కొనుగోలు కేంద్రంగా కాకుండా ఆలోచనా వేదికగా తీర్చిదిద్దాయి. నిర్వహణ విషయానికి వస్తే, బుక్ ఫేర్ కమిటీ చేసిన కృషి ప్రశంసనీయం. విశాలమైన ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. అయితే, కొన్ని లోపాలు కూడా స్పష్టంగా కనిపించాయి. స్టాళ్ల అమరిక పూర్తిగా వ్యవస్థబద్ధంగా లేకపోవడం వల్ల పాఠకులు కావలసిన ప్రచురణకర్తలను వెతుక్కో వడంలో ఇబ్బంది పడ్డారు. స్పష్టమైన మ్యాప్‌లు, సూచిక బోర్డులు మరింత సమర్థవంతంగా ఏర్పాటు చేసి ఉంటే ఈ సమస్య కొంత మేర తగ్గేదని చెప్పవచ్చు. పార్కింగ్ సదుపాయాల కొరత, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యలు కొందరు పాఠకులను అసౌకర్యానికి గురి చేశాయి. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల కోసం మరింత విశ్రాంతి సదుపాయాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ అవసరమన్న అభిప్రాయాలు వినిపించాయి. ధరల అంశం కూడా చర్చకు వచ్చింది. కొంతమంది ప్రచురణకర్తలు 20 నుంచి 50 శాతం వరకు రాయితీలు ఇచ్చి పాఠకులను ఆకర్షించినా, కొన్ని ప్రముఖ పుస్తకాల ధరలు సామాన్య పాఠకులకు భారంగా అనిపించాయి. విద్యార్థుల కోసం ప్రత్యేక రాయితీ కూపన్లు, ప్యాకేజీలు ప్రవేశపెడితే పుస్తకాల విక్రయం మరింత పెరిగే అవకాశముందని నిపుణు లు అభిప్రాయ పడుతున్నారు. అలాగే డిజిటల్ పుస్తకాలు, ఆడియో బుక్స్, ఈ పబ్లిషింగ్‌పై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఈసారి స్పష్టంగా కనిపించింది.మొత్తంగా హైదరా బాద్ బుక్ ఫేర్-2025 పుస్తక సంస్కృతికి ఒక బలమైన సందేశాన్ని ఇచ్చింది. డిజిటల్ మాధ్యమాలు ఎంత అభివృద్ధి చెందినా, పుస్తకాన్ని చేతిలో పట్టుకుని చదివే అనుభూతికి ప్రత్యామ్నాయం లేదని ఈ బుక్ ఫేర్ మరోసారి నిరూపించింది. పాఠకుడు రచయిత-ప్రచురణకర్త మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని కల్పించిన ఈ పుస్తక పండుగ, భవిష్యత్తులో మరింత ప్రణాళికాబద్ధంగా, ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకుంటే, దేశంలోనే అగ్రశ్రేణి బుక్ ఫేర్‌లలో ఒకటిగా నిలిచే సామర్థ్యం కలిగి ఉంది. జ్ఞానం, ఆలోచన, సంస్కృతి పునాదులపై నిలిచిన సమాజానికి పుస్తకం ఇప్పటికీ కేంద్ర. బిందువేనన్న సత్యాన్ని హైదరాబాద్ బుక్ ఫేర్-2025 గట్టిగా, స్పష్టంగా చాటిచెప్పింది.

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



# అసలు మనకు మొటిమలు ఎందుకు వస్తాయి..?

## అవి ఏర్పడడానికి కారణాలు ఏమిటి..?

మనల్ని వేధించే చర్మ సంబంధిత సమస్యలల్లో మొటిమలు కూడా ఒకటి. ముఖ్యంగా యువతలో మనం ఈ సమస్యను ఎక్కువగా చూడవచ్చు. మొటిమల వల్ల చర్మంపై మచ్చలు పడడంతో పాటు నొప్పి కూడా కలుగుతుంది. వీటి వల్ల ముఖ అందం తగ్గుతుందనే చెప్పవచ్చు. ముఖంపై వచ్చే ఈ మొటిమలను తగ్గించుకోవడానికి అనేక చిట్కాలను, ఆయింట్‌మెంట్లను కూడా వాడుతూ ఉంటారు. హార్మోన్ల అసమ తుల్యత, మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యమే ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే మనలో కొందరు మాత్రం కాఫీ, చాక్లెట్, పాలు, పెరుగు, పండ్ల రసాలను తీసుకోవడం వల్ల మాత్రమే మొటిమలు, మొండి మొటిమలు వంటివి వస్తాయని అంటూ ఉంటారు. అయితే ఇవి వాస్తవాలు కావని ఇవి అపోహలు మాత్రమే వైద్యులు చెబుతున్నారు. వాస్తవానికి, అపోహకి మధ్య స్పష్టత లేకపోవడం వల్ల చాలా మంది గందరగోళానికి గురవుతారని వైద్యులు తెలియజేస్తున్నారు. అసలు నిజంగా ఈ ఆహారాలు మొటిమలకు కారణమవుతాయా.. వీటి గురించి చర్మ వైద్యులు ఏమంటున్నారు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**డార్క్ చాక్లెట్...** డార్క్ చాక్లెట్ మొటిమలను కలిగించదు. డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల మొటిమలు వస్తాయనడం అపోహ మాత్రమే అని వైద్యులు చెబుతున్నారు. మొటిమలకు కారణం డార్క్ చాక్లెట్ లో ఉండే కోకో కాదని దానిలో ఉండే చక్కెర అని, దీని వల్లనే చర్మంపై మొటిమలు వస్తాయని వారు తెలియజేస్తున్నారు. అలాగే మిల్క్ చాక్లెట్స్ లో ఉండే పాలు, చక్కెరలు రెండు కూడా చర్మం నూనెను ఎక్కువగా విడుదల అయ్యేలా చేస్తాయి. దీంతో చర్మంపై మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా డార్క్ చాక్లెట్ చర్మానికి హానికరం కాదని దానిలో ఉండే చక్కెరలే మొటిమలకు కారణమని వైద్యులు చెబుతున్నారు. వే ప్రోటీన్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్, ఐజీఎఫ్– 1 స్థాయిలు పెరుగుతాయి. ఇవి రెండు కూడా మొటిమలను మరింత తీవ్రతరం చేస్తాయి. ముఖ్యంగా హార్మోన్ల సమ స్యలతో బాధపడే వారు వే ప్రోటీన్ ను తీసుకోవడం వల్ల వారిలో మొటిమల సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. వే ప్రోటీన్ మంచిదే అయినప్పటికీ కండరాల పెరుగుదలకు, జిమ్ కి వెళ్లే వారికే ఇది సరైనదని వైద్యులు తెలియజేస్తున్నారు.

**పండ్ల రసాలు...**పండ్ల రసాలు ఆరోగ్యానికి, చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ వీటిని చాలా మంది చక్కెరతో కలిపి తీసుకుంటారు. చక్కెరతో కలిపి తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. అధిక గ్లైసెమిక్ ఆహారాలు, చక్కెర తీసుకోవడం వల్ల చర్మం నూనెను ఎక్కువగా విడుదల చేస్తుంది. ఇది మొటిమలకు దారితీస్తుంది. చక్కెర లేని పండ్ల రసాలు చర్మానికి హానిని కలిగించవని వీటిని తీసుకోవడం వల్ల చర్మంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడు తుందని వైద్యులు చెబుతున్నారు. పండ్లను తీసుకోవడం వల్ల కూడా మొటిమలు రావని వైద్యులు చెబుతున్నారు. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన పండ్లను తీసుకోవడం వల్ల మాత్రమే మొటిమలు వస్తాయని వారు తెలియజేస్తున్నారు. పండ్లల్లో ఫైబర్ తో పాటు అనేక పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**కాఫీ...** కాఫీ కూడా మొటిమలకు కారణం కాదని వైద్యులు చెబుతున్నారు. కాఫీని పాలు, చక్కెర వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల మాత్రమే మొటిమలు వస్తాయని బ్లాక్ కాఫీ లేదా మొక్క ఆధారిత పాలతో చేసిన కాఫీని తీసుకోవడం వల్ల మొటిమలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు చెబు తున్నారు. పెరుగు పులియబెట్టిన ఆహారం.

# జింక్‌తో జలుబుకు చెక్

చలికాలంలో జలుబు, ఫ్లూ లాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు తలెత్తుతూ ఉంటాయి. వాటిని నిరోధించడానికి రోగనిరోధక శక్తి బోలెడంత అవసరమవుతుంది. సాధారణంగా మనం ఇమ్యూనిటీ అనగానే విటమిన్ సి వైపు మొగ్గు చూపుతాం. కానీ, మన రోగనిరోధక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన మరొక పోషకం జింక్. శ్వాసకోశ సమస్య నియంత్రణతోపాటు రోగనిరోధక వ్యవస్థకు ఇదొక గేట్‌కీపర్‌లా పనిచేస్తుంది.



**ఎదుర్కొనే శక్తి:**
శరీరంలోని టీ–కణాలు, నేచురల్ కిల్లర్ సెల్స్ యాక్టివేట్ కావడానికి జింక్ చాలా అవసరం. ఇవి వైరస్ సోకిన కణాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తాయి. ముఖ్యంగా చలికాలంలో విజృంభించే ఫ్లూ వైరస్‌లపై ఇవి సమర్థంగా పోరాడుతాయి.

**తీవ్రతను తగ్గిస్తుంది:**
జర్నల్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ సిద్ధ మెడిసిన్ ప్రకారం జలుబు లక్షణాలు కనిపించిన వెంటనే జింక్ రిచ్ ఫుడ్ తీసుకోవడం వల్ల వ్యాధి తీవ్రత తగ్గుతుంది. ఇది వైరస్ వేగాన్ని అడ్డుకుంటుంది. తద్వారా మనం త్వరగా కోలుకుంటాం.

**రక్షణ కవచాలకు అండగా:**
మన ముకు, గొంతు భాగాల్లో ఉండే శ్లేష్మ పొరలు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా, మొదటి రక్షణ కవచాలుగా పనిచేస్తాయి. ఈ పొరలను బలోపేతం చేయడంలో జింక్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల వైరస్‌లు మన శరీరంలోకి ప్రవేశించకుండా ఉంటాయి.

**వాపు నియంత్రణ:**
ఇన్ఫెక్షన్ సోకినప్పుడు శరీరంలో వాపు రావడం సహజం. అయితే అది దీర్ఘకాలం ఉంటే ఇమ్యూనిటీ దెబ్బతింటుంది. జింక్ శరీరంలోని సైటోకిన్‌లను నియంత్రించి, వాపును తగ్గించడంలో తోడ్పడుతుంది.

**కణాల పునరుద్ధరణ:**
వైరస్ దాడి చేసినప్పుడు కొన్ని కణాలు దెబ్బతింటాయి. వాటిని రిపేరు చేయడానికి కొత్త రోగనిరోధక కణాల ఉత్పత్తికి జింక్ ఎంతో అవసరం. ఇది గాయాలను వేగంగా నయం చేస్తుంది.

**వీటిని తీసుకోండి:**
తరచూ వైరస్‌ల బారిన పడుతున్నారంటే.. వారు జింక్ లోపంతో బాధపడుతున్నట్లు అంచనా వేయవచ్చు. ఇలాంటి వాళ్లు తాము రోజూ తినే ఆహారంలో గుమ్మడి గింజలు, నట్స్, పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, సీఫుడ్ లాంటి పదార్థాలను భాగం చేసుకుంటే మంచిది. తద్వారా రోగనిరోధక శక్తి మెరుగుపడి.. శీతాకాలం రుగ్మతలకు చెక్ పెట్టినట్టు అవుతుంది.



# చిలగడదుంప.. లేదిక చింత!

ఒకప్పుడు డయాబెటిక్ బాధితులు దూరం పెట్టిన చిలగడదుంపలు ఇప్పుడు తిరిగి వారి ఆహార ప్రణాళికలో చేరుతున్నాయి. వీటిలోని గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ), పీచు పదార్థం విలువలను వివరిస్తూ వాటిని వండే పద్ధతుల గురించి నిపుణులు ఆసక్తికరమైన విషయాలు వెల్లడిస్తున్నారు. కేవలం పేరులో తీపి ఉండటం వల్లే మధుమేహ బాధితులు వీటిని చాలాకాలంగా పకన పెట్టారు. కానీ, చిలగడదుంపలోని పిండి పదార్థం రక్తంలో కలిసే విధానం.. మనం అనుకున్నదానికంటే చాలా సురక్షితంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**జీఐ ఆధారంగా:**
0 నుంచి 100 వరకు ఉండే గ్లైసెమిక్ ఇండెక్స్ సేల్‌పై చిలగడదుంపల స్థానం తకువగా ఉంది. పొట్టుతో సహా వండిన చిలగడదుంపల జీఐ విలువ 44 నుంచి 61 మధ్యలో ఉండటం వల్ల మధుమేహ బాధితులు వీటిని హాయిగా తినొచ్చు.

**పద్ధతిగా వండాలి:**
చిలగడదుంపను మీరు ఎలా వండుతున్నారనే దానిపైనే అది మీ చకెర స్థాయిలను ఎంత పెంచుతుందనేది ఆధారపడి ఉంటుంది. వేయించడం, ఉడకబెట్టడం, గుజ్జు చేయడం వల్ల దాని గుణం మారుతుంది. వండే శైలిని బట్టే రక్తంలోకి చేరే గ్లూకోజ్ వేగం మారుతుంది.

**ఆప్తుడిలా:**
ప్రతి చిలగడదుంపలో దాదాపు 4 గ్రాముల పీచు పదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఒక భద్రతా వలయంలా పనిచేస్తూ రక్తంలో చకెర స్థాయిలు అమాంతం పెరగకుండా కాపాడుతుంది. ఇన్సులిన్ నిర్వహణలో ఆప్తుడిలా పనిచేస్తుంది.

**మేలు చేసే రంగు:**
ఇందులోని నారింజ రంగు బీటా–కెరోటిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం లాంటి పోషకాలు చిలగడదుంపలో పుష్కలంగా ఉన్నాయని సూచిస్తుంది. ఇందులో ఉండే విటమిన్–ఎ మధుమేహ బాధితులలో వచ్చే కంటి సమస్యలను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది.

**వాటికంటే మేలైనవి:**
సాధారణ ఆలుగడ్డల జీఐ విలువ 85 లేదా అంతకంటే ఎకువే. ఇవి రక్తంలో చకెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. చిలగడదుంపలు ఇందుకు పూర్తిగా భిన్నం. ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. అందుకే పిండి పదార్థాలు ఉన్న ఆహారాలలో ఇవి మేలైనవిగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**అతిగా తినొద్దు:**
ఎంత రుచికరమైన ఆహారమైనా అతిగా తింటే




నష్టమే! చిలగడదుంప కూడా ఈ కోవకు చెందిందే. సుమారు 150 గ్రాముల చిలగడదుంపను సమతుల్య ఆహారంలో భాగం చేసుకుంటే సరిపోతుంది. అంతకంటే ఎకువ తీసుకుంటే చకెర స్థాయిలు పెరుగుతాయి. నేరుగా కాకుండా పప్పులు, మాంసం, ఇతర తకువ జీఐ ఉన్న కూరగాయలతో చిలగడదుంపను కలిపి తీసుకోవడం మేలు.

మార్కెట్


## వాట్సప్‌లో 'కొత్త' ఫీచర్లు...

### 2026 స్టిక్కర్స్, వీడియో కాల్‌లో ఎఫెక్ట్స్!




కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ వాట్సప్ పలు కొత్త ఫీచర్లు తీసుకొచ్చింది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను మరింత ఆనందంగా జరుపుకొనేందుకు వీటిని తెస్తున్నట్లు తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. 2026 స్టిక్కర్ ప్యాక్‌తో పాటు వీడియో కాల్స్‌లో ఎఫెక్ట్స్ వంటి ఫీచర్లను తెస్తున్నట్లు తెలిపింది. సాధారణ రోజుల్లో తమ వేదిక ద్వారా 100 బిలియన్ సందేశాలు, 2 బిలియన్ కాల్స్ జరుగుతాయని వాట్సప్ పేర్కొంది. న్యూఇయర్ రోజు మాత్రం ఈ విషయంలో ఏటా సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయని, ఈసారి కూడా సరికొత్త రికార్డులు నమోదు కావొచ్చని అంచనా వేస్తోంది. ఈ క్రమంలోనే కొత్త ఫీచర్లను జోడిస్తున్నామని, ఆ రోజంతా ఈ ఫీచర్లు అందుబాటులో ఉంటాయని వాట్సప్ పేర్కొంది.

**కొత్త ఫీచర్లు ఇవే..**
కొత్త ఏడాది సందర్భంగా వాట్సప్‌లో 2026 స్టిక్కర్ ప్యాక్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. మీ బంధువులు, స్నేహితులకు న్యూఇయర్ గ్రీటింగ్స్ చెప్పేందుకు ఈ స్టిక్కర్లు ఉపయోగపడతాయి. వీటిని వ్యక్తిగత, గ్రూప్ చాట్‌లలో వినియోగించొచ్చు.
వీడియో కాల్‌లో కొత్త ఎఫెక్ట్‌లను వాట్సప్ తీసుకొస్తోంది. కొత్త ఏడాదిలో వీడియో కాల్ సమయంలో ఆన్ స్క్రీన్‌పై ఫైర్‌వర్క్స్, కన్ఫెట్టి (రంగుల కాగితం ముక్కలు), స్టార్స్ వంటి ఎఫెక్ట్స్‌ను జోడించొచ్చు. ఏదైనా సందేశానికి కన్ఫెట్టి ఎమోజీ జోడించినప్పుడు ఒక ప్రత్యేక యానిమేషన్ దర్శనమిస్తుంది. స్టేటస్ విభాగంలోనూ తొలిసారి యానిమేటెడ్ స్టిక్కర్లను జోడిస్తున్నట్లు వాట్సప్ తెలిపింది. కాంటాక్టులో ఉన్న వ్యక్తులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేలా ఈ స్టిక్కర్లను వినియోగించొచ్చని పేర్కొంది. నూతన సంవత్సరం వేడుకల వేళ ఈవెంట్లను మరింత పకడ్బందీగా ప్లాన్ చేసుకోవడానికి ఈవెంట్ ప్లాన్, పోల్స్, లైవ్ లొకేషన్, వాయిస్/వీడియో నోట్స్‌ను ఉపయోగించుకోవాలని యూజర్లకు సూచించింది.




## 2025లో మదుపర్ల సంపద

# రూ.30 లక్షల కోట్లు పైకి

విదేశీ మదుపర్ల అమ్మకాలు, టారిఫ్‌ల ఒత్తిడులు, రూపాయి పతనం వంటి ప్రతికూలతల నడుమ దలాల్ స్ట్రీట్ మదుపర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 2025 క్యాలెండర్ సంవత్సరంలో బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ 8 శాతం పెరిగి మదుపర్లకు రూ.30.20 లక్షల కోట్ల ప్రతిఫలాన్ని అందించింది. దేశీయ స్థూల ఆర్థిక పరిస్థితులు, దేశీయ మదుపర్ల కొనుగోళ్ల మద్దతుతో ఇది సాధ్యమైందని అనలిస్టులు పేర్కొంటున్నారు. 2025లో డిసెంబర్ 29 వరకు బీఎస్ఈ సెన్సెక్స్ 8.39 శాతం వృద్ధితో 6,556.53 పాయింట్లు పెరిగింది. డిసెంబర్ 1న అత్యధికంగా 86, 159.02 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ రికార్డు గరిష్ఠాలను అందుకుంది. డిసెంబర్ 29 వరకు బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.30 లక్షల కోట్లు (రూ.30, 20,376.68) పెరిగి రూ.472 లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఏప్రిల్‌లో తొలిసారి బీఈఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.400 లక్షల కోట్ల మార్కును చేరుకుంది. 2024లో సెన్సెక్స్ 8.16 శాతం వృద్ధితో 5,898.75 పాయింట్లు పెరిగింది. ఆ ఏడాది బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.77.66 లక్షల కోట్లు వృద్ధి చెందింది. 2023లో బీఈఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.81.90 లక్షల కోట్లు




వృద్ధి నమోదైంది. "గడిచిన కొన్నేళ్లుగా సెన్సెక్స్, నిఫ్టీ 8–10 శాతం మేర డబుల్ డిజిట్ వృద్ధిని నమోదు చేస్తూ వచ్చాయి. దాంతో పోలిస్తే ఈసారి వృద్ధి కాస్త తక్కువగా కనిపించినప్పటికీ.. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు, వాల్యూషన్ దిద్దుబాటు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి" – ఎన్‌రిచ్ మనీ సీఈఓ పొన్ముది రైల్వే టైమ్ టేబుల్ To క్రెడిట్ స్కోరు.. జనవరి నుంచి కీలక మార్పులు 2025లో దేశీయ ఈక్విటీ మార్కెట్‌ల నుంచి సుమారు రూ.1.6 లక్షల కోట్లను విదేశీ మదుపర్లు తరలించారు. అయినప్పటికీ దేశీయ మదుపర్ల మద్దతు, స్థిరమైన వృద్ధి, ప్రభుత్వ మూలధన వ్యయం వంటివి మన మార్కెట్‌ను నిలబెట్టాయని స్టాక్స్ కార్ట్ సీఈఓ ప్రణయ్ అగర్వాల్ పేర్కొన్నారు. దీనికితోడు టాటా క్యాపిటల్ (రూ.15,512 కోట్లు), హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ (రూ.12,500 కోట్లు), ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా (రూ.11,607కోట్లు), హెక్సావేర్ టెక్నాలజీస్ (రూ.8,750కోట్లు), లెన్స్‌కార్ట్ (రూ.7,278 కోట్లు), గ్రో (రూ.6632 కోట్లు) వంటి ఐపీఓలు కూడా మార్కెట్స్ పెరగడానికి దోహదం చేశాయి. దీర్ఘకాలంలో మన మార్కెట్లు మెరుగైన ప్రతిఫలం ఇస్తుందన్న అంచనాలతో సిప్ ఇన్‌ఫ్లోస్ పెరిగాయి. దీంతో రిటైల్ మదుపర్ల భాగస్వామ్యం కూడా తోడైంది.

రిలయన్స్‌దే టాప్... 2025లో అత్యధిక మార్కెట్ విలువ కలిగిన కంపెనీల జాబితాలో రిలయన్స్ అగ్రస్థానంలో నిలిచింది. రూ.20,91,173 కోట్ల మార్కెట్ విలువ దీని సొంతం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (రూ.15,25,457.75 కోట్లు), భారతీ ఎయిర్‌టెల్ (రూ.11,86,978.75 కోట్లు), టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (రూ.11,77,199.05 కోట్లు), ఐసీఐసీఐ బ్యాంక్ (రూ.9,60,478.36 కోట్లు) టాప్–5 స్థానాల్లో నిలిచాయి.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, దేశీయంగా ముందుకు నడిపించే అంశాలేవీ లేకపోవడంతో సూచీలు మోస్తరు శ్రేణికే పరిమితమయ్యాయి. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా.. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ, రియల్టీ, ఫార్మా షేర్లు అమ్మకాలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 84,600.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,695.54) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,470.94– 84,806.99 మధ్య కదలాడింది. చివరికి 20.46 పాయింట్ల నష్టంతో 84,675.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 3.25 పాయింట్ల నష్టంతో 25,938.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.84గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఇండిగో, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.59 డాలర్ల వద్ద కొనసాగుతుం

## మళ్లీ పెరిగిన వెండి ధర.. కేజీ రూ.2.39

మదుపర్ల లాభాల స్వీకరణతో రికార్డు ధరల నుంచి సోమవారం భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు మంగళవారం జోరందుకున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో కేజీ వెండి ధర మళ్లీ రూ.2.30 లక్షల స్థాయిని దాటగా.. 10 గ్రాముల పసిడి ధర 1.38 లక్షల పైనే పలికింది. కమోడిటీ ఎక్స్ఛేంజీల్లో వెండి మార్చి ఫ్యూచర్స్ కాంట్రాక్టు ధర సోమవారం రూ.2,24,855 (ఒక కిలోకి) వద్ద స్థిరపడింది. ఈ ధర మంగళవారం 4 శాతానికి పైగా పెరిగి రూ.2.34 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేటి ఉదయం 11.45 గంటల ప్రాంతంలో కేజీ వెండి ధర రూ.2.39 లక్షలుగా ఉంది. సోమవారం ఈ ధర రూ.2.28 లక్షల వరకు పతనమైంది.
ఇక, పసిడి 2026 ఫిబ్రవరి ఫ్యూచర్స్ కాంట్రాక్టు ధర సోమవారం రూ.1,34,887 (10 గ్రాములకు) వద్ద ముగియగా.. నేడు 0.61శాతం పెరిగి రూ.1.35 లక్షలుగా ఉంది.
హైదరాబాద్ బులియన్ విపణిలో 24 క్యారెట్ల 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.38 లక్షలు




పలికింది. క్రితం రోజు ధర (రూ.1.37లక్షలు)తో పోలిస్తే స్వల్పంగా పెరిగింది.
రైల్వే టైమ్ టేబుల్ To క్రెడిట్ స్కోరు.. జనవరి నుంచి కీలక మార్పులు
అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయనే అంచనాలు, వెండిపై చైనా ఎగుమతి ఆంక్షల నేపథ్యంలో మదుపర్లు నిన్న లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో ధరల్లో గణనీయమైన దిద్దుబాటు కన్పించింది. ఈ క్రమంలోనే కనిష్ఠాల వద్ద నేడు మళ్లీ కొనుగోళ్లు ఊపందుకోవడంతో ఈ లోహాల ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు వెల్లడించారు.

## ఐవీఎఫ్ చికిత్సల్లో సూది లేని ఇంజెక్షన్ !

ఐవీఎఫ్, గైనకాలజీ చికిత్సల్లో సూది లేని ఇంజెక్షన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఇంటెగ్రిమెడికల్ అనే సంస్థతో ఇంటాస్ ఫార్మాస్యూటికల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా మనదేశంలో ఈ తరహా నూతన చికిత్సను అందించే ఏకైక సంస్థగా ఇంటాస్ ఫార్మాకు గుర్తింపు లభిస్తుంది. ఇది కేవలం ఒక కొత్త విధానాన్ని ఆవిష్కరించడమే కాదని, ఎంతో మంది రోగులకు మేలు చేసినట్లు అవుతుందని ఇంటాస్ ఫార్మా ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు దుర్గా పి. సతపతి అన్నారు. ఐవీఎఫ్, గైనకాలజీ చికిత్సల్లో సులువైన, భద్రతతో కూడిన, గౌరవప్రదమైన విధానాలు తీసుకురావటం తమ లక్ష్యమని వివరించారు. మనదేశంలో ఐవీఎఫ్ మార్కెట్లో ఎంతో అధిక వృద్ధి నమోదవుతోంది. ప్రస్తుతం ఏటా 3– 5 లక్షల ఐవీఎఫ్ సైకిల్స్ నమోదవుతున్నాయి.




2027 నాటికి ఈ సంఖ్య 5–6 లక్షల సైకిల్స్‌కు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అందువల్ల సూది లేని ఇంజెక్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, లక్షల మందికి మేలు జరుగుతుందని ఆయన వివరించారు. సూది లేని ఇంజెక్షన్ విధానం (ఎన్–ఎఫ్ఐఎస్) లో ఒక అధిక పీడనం గల జెట్ ద్వారా, మందును స్ప్రే చేసినట్లుగా చర్మం నుంచి ఒక మైక్రో–అరిఫిస్ ద్వారా శరీరంలోకి పంపిస్తారు. తద్వారా సూది వల్ల కలిగే నొప్పిని తప్పించుకున్నట్లు అవుతుంది.

## మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పిడిఎస్ఎల్ యూకే అధినేత పుప్పాల క్రాంతి కుమార్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను మంగళ వారం పిడిఎస్ఎల్ యూకే అధినేత పుప్పాల క్రాంతి కుమార్ తమ సహోదరుడు పుప్పాల భాస్కర్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఉప్పాల క్రాంతి కుమార్ కు శుభాకాంక్షలు శుభాశీస్సులు అందజేశారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశ, విదేశాల్లో మరింత పెంచుతూ, ముఖ్యంగా యూకేలో తెలంగాణ వాసులకు ఉపాధి అవకా శాలు కల్పించడంలో పిడిఎస్ఎల్ యూకే సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలోని ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినందుకు పుప్పాల క్రాంతి కుమార్ ను అభినందించారు. భవి ష్యత్తులో కూడా తెలంగాణ యువత అభివృద్ధి, రాష్ట్ర ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పిడిఎస్ఎల్ యూకే సంస్థ సేవలు కొనసాగించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు





**వికారాబాద్ డిసెంబర్ 29(నినాదం):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం జిల్లాలో ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. కోటి పుణ్యాల సాటి ఒక ముక్కోటి ఏకాదశి గా భక్తులు భావిస్తారు. సూర్యుడు ఉత్తరాయాణానికి మారే ముందు వచ్చే దానర్మాస శుద్ధి ఏకాదశి వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి గా పిలుస్తారు. సూర్యుడు ధనుస్సు లో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమనం వరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ కాకిళ్ళు తెరుచుకొని ఉంటాయని వైష్ణవ ఆలయాల్లో గల ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భగవంతుని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలోనే ఆలయాల్లో భక్తులు క్యులు కట్టారు. శేషతల్పం మీద షయనించే విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలివచ్చే భక్తులు ముక్కోటి దేవతలతో కలసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భం వైకుంఠ ఏకాదశి. పరమ పవిత్రమైన ఈ రోజును ఉత్తర ద్వారా దర్శనంతో స్వామిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తోలుగుతాయని, పుణ్య లోకాలు ప్రాప్తిస్తాయని నమ్ముతారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన శభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితరులు కుటుంబసమేతంగా తిరుపతిలో వైకుంఠ దర్శనం చేసుకున్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లా పూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిది లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గోవింద రాజా స్వామి ఆలయాలను దర్శించుకుని స్వామి వారిలను భక్తిశ్రద్ధలతో పూజిం చారు. ఈ సందర్భంగా నియోజ కవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కళ్యాణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గోగికర్ కరణ్, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 30 (నినాదం):** అల్వాల్ సర్కిల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న భక్త జనులు ఉదయం నుండి బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, నిమ్మ అశోక్ రెడ్డి, దంపతులు శ్రీనివాస్ గౌడ్, రవి, బాలకృష్ణ, వెంకటేష్ గౌడ్, శారద, స్వామివారి సేవలో నిమగ్నమైనా రు. ఆలయ అర్చకులు రఘు పంతులు శ్రీనివాస్ పంతులు వంశీ పంతులు సామాజిక సేవ కార్యకర్తలు శివరామకృష్ణ రామారావు వంశీ ఆలయ సిబ్బంది వెంకట రెడ్డి శ్రీకాంత్ రాజు పాల్గొన్నారు

## నార్సింగి సర్కిల్ కమిషనర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రాజేంద్రనగర్ డిసెంబర్ 30 (నినాదం) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ రెడ్డిని నార్సింగి సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజే శాము. ఈ సందర్భంగా మణికొండ అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల గురించి చర్చించాము కొత్త పనుల ప్రతిపాదన దోమల సమస్యలను , నెక్నాంపూర్ చెరువు నుండి డ్రైనేజీ మళ్లింపు పనులను తెలియజేశాం . నార్సింగి చెరువు డ్రైనేజీ గురించి ఆయన వెంటనే సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు ఫోన్ చేసి డ్రైనేజీ మళ్లింపుకు అనుమతులను వేగవంతం చేయాలని కోరారు, ఇది శాశ్వత పరిష్కారం అవుతుంది. పూర్తి మళ్లింపు జరిగిన నెక్నాంపూర్ సరస్సులోకి డ్రైనేజీ నీరు ప్రవేశించదు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ అధ్యక్షుడు జితేందర్ , సీనియర్ నాయకులు యాలాల నరేష్, కిరణ్ , ముత్యాలు, సావిత్రి, ఇందిరమ్మ, ప్రభావతి, శివ గంగ , మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ నారాయణ, తాజుధిన్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా వైకుంఠ ఏకాదశి



**సిద్దిపేట ( దుబ్బాక) నినాదం :** తొగుట మండలం లోని వెంకట్రావుపేట్ లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానికంగా ఉన్న వెంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆల యాలను అందంగా అలంకరించారు. మామిడి తోరణాలు,పూల మాలలతో ముస్తాబు చేశారు. ప్రాతఃకాలం నుండే భక్తులు స్వామి వార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. భక్తుల ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయాలు కిట కిటలడాయి. తొగుటకు చెందిన వ్యాపారవేత్త క్యాస సౌజన్య రాజుకుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొత్త రంగులు వేసినందుకు వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పులిగారి శివయ్య,కల్లేపుభాస్కర్,కల్లేపు నరేష్,ఈదుగల్ల కనకయ్య,ఈదుగల్ల మల్లేశం తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## పరిశుభ్రత పచ్చదనంపై.. ప్రత్యేక దృష్టి సారించాలి

**దంపింగ్ పరిసరాలు పర్యావరణం పట్ల జాగ్రత్తలు తీసుకోండి**

**విద్యుత్ ఉత్పత్తిలో పర్యావరణ ప్రమాణాలు పాటించండి**

**మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్ ఆదేశం**





**జవహర్ నగర్, డిసెంబర్ 30 (నినాదం):** బృహత్ నగర పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ ప్రదేశంలోని పరిసరాలు పర్యావరణం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ఉత్పత్తిలో పర్యావరణ ప్రమాణాలు పాటించండి అని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ ఆదేశించారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ ఆదేశాల మేరకు ఈనెల 29వ తేదీ నుండి 31 వ తారీకు వరకు" ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం"లో భాగంగా మల్కాజిగిరి జోనల్ కమిషనర్ బుధవారం కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ చంద్రపురి కాలనీలో మంగళవారం కీసర డిప్యూటీ కమిషనర్ వసంతతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సంచిత్ గంగ్వాన్ మాట్లాడుతూ పరిశుభ్రత పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించాలని సానిటేషన్ పనుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా సంచిత్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేషన్ గా అవతరించిందని, ప్రపంచ ప్రమాణాలతో పట్టణీకరణలో మిగతా నగరాల కంటే సౌకర్యాలలో వసతులలో పారిశుద్ధ్యంలో ముందుండాలనే లక్ష్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జవహర్ నగర్ చెత్త రహిత జవహర్ నగర్ గా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల డంపింగ్ యార్డ్ పట్ల జరుగుతున్న పరిణామాలు, ప్రజలనుండి వ్యక్తమవుతున్న వినతుల దృష్ట్యా డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రాంకి యాజమాన్యంతో మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ పవర్ ప్లాంట్ తో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెత్త నిర్వహణలో ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా పర్యావరణం కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరం నుంచి వచ్చే చెత్తను తడి పొడి భాగాలుగా వేరుచేసి ఖచ్చితమైన ప్రమాణాలతో శుద్ధిచేసి శుద్ధికరణ చేపట్టాలన్నారు. తడి పొడి చెత్త పై అవగాహన కల్పించాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్తని వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పవర్ ప్లాంట్ ను సందర్శించారు. పవర్ ప్లాంట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కరెంటు ఉత్పత్తి నిల్వ సామర్థ్యం సప్లై తదితర అంశాలను వివరించారు. అనంతరం అధికారులకు కాలనీల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రగతి పనులు వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి విక్రం ,అధికారులు, పారిశుద్ధ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

**వెంకట మరకత చంద్రమౌళీశ్వర హనుమాన్ దేవస్థానంకి విరాళం అందజేత**



**కీసర, ఘట్కేసర్ సర్కిల్, డిసెంబర్ 30, (నినాదం) :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా నాగా రం జిహెచ్ఎంసి పరిధి శిల్ప నగర్ శ్రీ వెంకట మరకత చంద్ర మౌళీశ్వర హనుమాన్ దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ఆలయ కమిటీ చైర్మన్ గూడూరు ఆంజనేయులు గౌడ్, ఆలయ కమిటీ జనరల్ సెక్రెటరీ కౌకుట్ల అనంత రెడ్డికి రూపాయలు 21,116 గుడి అభివృద్ధి కొరకు చెక్ రూపం లో విరాళం అందజేసిన నాగారం జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు శేషారావు, మల్లారెడ్డి, సుభాష్, కృష్ణారెడ్డి, మధు గౌడ్, నాగభూషణం, చంద్రకళ, భక్తులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**అల్వాల్, డిసెంబర్30 (నినాదం) :** మల్కాజ్గిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర రాత్రి 4 నుండి భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. భక్తులకు ఆలయ కమిటీ క్యూ లైన్లు. తాగునీరు. ప్రసాదాల పంపిణీ. భద్రత ఏర్పాట్లు చేశారు. భక్తులు నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణ చార్యులు ఆలయ కమిటీ భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న ఆర్డిఓ



**అల్వాల్, డిసెంబర్ 30 (నినాదం) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారిని మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాం ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంగ రామకృష్ణారెడ్డి, శరణ్ గిరి దుంపల. స్వామివారిని దర్శించుకున్నారు.

## శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో జనవరి 8,9 తేదీల్లో సమన్వయ్ కార్యక్రమాలు

**వేల మంది విద్యార్థులు పాల్గొంటున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**విద్యాసంస్థ ప్రెసిడెంట్ ఆర్తి సంపతి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం):**( రాబోయే కాలంలో యాడ్స్ వచ్చే అవకాశం ఉంది రెండు ఫోటోలు వాడుకోగలరు ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి లోని శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విద్యాసంస్థలో జనవరి 8, 9తేదీలలో 27వ సమన్వయ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విద్య సంస్థ ప్రెసిడెంట్ ఆర్తీ సంపతి ప్రకటనలో తెలిపారు. ఈ సమన్వయ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ కు పలు ప్రాంతాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేస్తారన్నారు. అన్ని పోటీలలో గెలుపొందిన కలశాలకు సత్రాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని బహుకరిస్తారని విద్యా సంస్థ ప్రెసిడెంట్ ఆర్తి సంపతి వివరించారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్య అతిధిగా ప్రముఖ సినీ ఆర్టిస్ట్, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్, శ్రీధర్ నందిరాజు, ఏవిపి జియో పాల్గొంటారు. డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ క్రింది నంబర్లకు సంప్రదించాలన్నారు. డాక్టర్ పవన్ పటేల్ - 9440346363, మాధవ్ మూర్తి - 8106144343, కామేశ్వరి - 9703504689, కార్తీక్ - 9515947279

## విద్యార్థినిలు లక్ష్యసాధనలో సఫలీకృతులు కావాలి

**ఏపీజే అబ్దుల్ కలాం మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30(నినాదం):** ఏపీజే అబ్దుల్ కలాం మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి కళాశాల చైర్మన్ రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రా రంభించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు లక్ష్యసాధనలో సఫలీకృతులు కావాలని అందుకు కావలసిన కఠోరశ్రమను కష్టం అనుకోకుండా నిర్వహించాలని సూచించారు. విద్యార్థినుల ప్రతిభ, క్రమశిక్షణ, అధ్యాపకుల నిబద్ధత ఈ కళాశాల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరిన్ని విజయాలు సాధించాలని, విద్యార్థినులు ఉన్నత శిఖరాలు అధి రోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపిపి స్కూల్‌కు ఐడిబిఐ బ్యాంక్ రూ.లక్ష డొనేషన్



**రాజేంద్రనగర్ డిసెంబర్30 (నినాదం) :** మణికొండ మండల ప్రజాపరిషత్ స్కూల్ కు ఐ డి బి ఐ బ్యాంకు ప్రాంతీయ కోఆర్డినేటర్ విశ్వనాథ్ ప్రభు బ్యాంకు మేనేజర్ జయకుమార్ లక్ష రూపాయల డొనేషన్ ఇవ్వడం జరిగింది. మంగళవారం మండల ప్రజా పరిషత్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రమీల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐడిబిఐ బ్యాంక్ ప్రాంతీయ కోఆర్డినేటర్ విశ్వనాథ ప్రభు మేనేజర్ జయకుమార్ లక్ష రూపాయల కంప్యూటర్స్ టేబుల్స్ లైబ్రరీ రాక్స్ ఆఫీస్ టేబుల్స్ ఆఫీస్ చైర్స్ స్కూలుకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండడానికి మా బ్యాంకు నుంచి ఈ సహకారము అందించమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ జై సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది

**ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**




**సిద్దిపేట(నినాదం) :** తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ ( శ్రీ రామానుజన్ జయంతి ) సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్ష చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌లో నిర్వహించారు ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితం అనేది కేవలం పరీక్షల్లో మార్కులు తెచ్చే ఒక విషయమే కాకుండా, జీవితాన్ని సరైన దిశలో నడిపించే ఆలోచనా శక్తిని పెంపొందించే శాస్త్రం అని అన్నారు. ప్రపంచానికి గణితాన్ని పరిచయం చేసిన మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ అని, ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అటువంటి ప్రతిభను వెలికితీసేందుకు తెలంగాణ గణిత ఫోరం నిర్వహిస్తున్న ఇలాంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని అభినందించారు. విద్యార్థులు పోటీ భావనతో కాకుండా జ్ఞానం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. తాను కూడా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెలంగాణ గణిత ఫోరం ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**ఏఎంసి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్**



**వికారాబాద్, డిసెంబర్30(నినాదం):** రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా కంటికి రెప్పలా చూసుకుంటామని వికారాబాద్ ఏ ఎం సి చైర్మన్ చాపల శ్రీనివాస్ అన్నారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ తొలి పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మరియు పాలక మండలి డైరెక్టర్లు ఇచ్చిన సూచనలు సలహా మేరకు ముందుకెళ్తామని మరియు సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించి అధికారులకు సూచనలు ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ రైతు బజారును అభివృద్ధి చేస్తామమని అన్నారు. కూరగాయలు విక్రయించడానికి రైతు కార్డు లను అందజేస్తామని తెలిపారు అదేవిధంగా అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో అన్నీ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. అదేవిధంగా కమిటీ సభ్యులతో అధికారులతో కలిసి రైతు బజారును సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరించే దిశగా తమ కార్యచరణ ఉంటుందని వికారాబాద్ మార్కెట్ ను స్పీకర్ సహకారంతో అన్నివిధాల అభివృద్ధి పనుల విషయాల్లో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా సోమవారం కొందరు రైతులు రైతు బజారు విషయంలో పలు ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం డైరెక్టర్ లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## బొకేలు పుష్పగుచ్ఛాలు వద్దు

**పెన్నులు, పుస్తకాలు తీసురండి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, డిసెంబర్ 30(నినాదం):** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు నిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

# కమనీయం.. రమణీయం వైకుంఠ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్





**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం):** జగిత్యాల జిల్లాలో గోదావరి తీరస్థ ప్రముఖ తీర్థక్షేత్రం అయిన ధర్మపురి ఇల వైకుంఠపురంగా మారింది. గోవింద నామస్మరణతో పులకరించి పోయింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకు శ్రీ యోగీగానంద , ఉగ్రనరసింహ ఆలయాలతో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పంచ ఉపనిషత్తులతో పంచామృత అభిషేకాన్ని నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మూలమూర్తులకు చేసే ప్రత్యేక పూజల్లో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలో పూజల అనంతరం దేవస్థానంలో ఉత్తర ద్వారం ఎదురుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్పవేదిక పై శ్రీ యోగీగానంద , ఉగ్ర, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను ఆసీనులు గావించి వైకుంఠ ఏకాదశి సందర్భంగా షోడశ ఉపచారాల సహిత ద్రవిడ ప్రబంధ సేవ , చతుర్వేద , భారత, భాగవతం రామాయణం పురాణ అవధారయ పూజలు, వివిధ రకాల హారతులతో దేవస్థాన వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరెల్ల శ్రీనివాసాచార్య బృందం నిర్వహించారు.



అనంతరం ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గోవింద నామస్మరణతో ఉత్తర ద్వారం తెరిచారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ దంపతులు, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు జువ్వాడి నర్సింహారావు తదితరులు భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.

అనంతరం దేవస్థాన క్యాలెండర్లు ఆవిష్కరించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కస్తూరి శ్రీధర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి వెండి పీఠాన్ని సమర్పించారు. చలిలో దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు మిత్రయూత్ 98-99 మిత్రబృందం ఆధ్వర్యంలో బాదాంపాలు పంపిణీ చేసారు.



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయాత్పూర్వమే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి వైకుంఠం ద్వార దర్శనానికి బారులు తీరారు.

ధర్మపురి పట్టణం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది.

ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామి వారి సేవను మాడవీధుల్లో ఊరేగించారు. విశ్రాంత మండపం ఇసుక స్తంభం వద్ద అర్చకులు , వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి సేవ దేవస్థానం చేరుకుంది.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్ ఐ లు మహేష్, ఉదయ్ కుమార్ తదితరులు బందోబస్తు నిర్వహించారు.




# దేశంలో 10 కోట్ల మంది ప్రీ డయాబెటిక్ బాధితులు

## దేశంలో 10 కోట్ల మంది ప్రీ డయాబెటిక్ బాధితులు

## బి ఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాధి నిర్ధారణ శిబిరాలు

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం)** మన దేశంలో 10 కోట్ల మంది ప్రీ డయాబెటిక్ బాధితులు ఉన్నారని బి.యన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఎన్ రావు తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిక్ హైపర్ టెన్షన్ల బాధితులు రోజు,రోజుకు పెరుగుతున్నారని అన్నారు. మన దేశంలో 10కోట్ల జనాభా డయాబెటిక్తో బాధపడుతున్నారని తెలిపారు. ప్రీ డయాబెటిక్స్ వల్ల 60 శాతం పేషంట్లను డయాబెటిక్ బారిన పడకుండా చూడవచ్చు అన్నారు బీపీ షుగర్ల వల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లు శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం వల్ల బీపీ షుగర్ వంటి నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ బారిన పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. దయాబెటిక్స్ హైపర్ టెన్షన్ ల వల్ల కిడ్నీ గుండె మెదడు లపై తీవ్ర ప్రభావం చూపుతాయి అన్నారు. సకాలంలో గుర్తించకపోయినా డాక్టర్ సూచనల మేరకు మందులు వాడకపోయినా కూడా ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారని అన్నారు. మన దేశంలో 30 నుంచి 45 సంవత్సరాల వయసు గలవారు బీపీ షుగర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సకాలంలో వ్యాధులను గుర్తించకపోవడం వల్ల చికిత్స ఆలస్యం కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ వ్యాధులను ముందస్తుగా గుర్తించి నివారణ లో భాగంగా డాక్టర్ బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా బోయిన్పల్లి మానకొండూరు, కొత్తపల్లి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని తెలిపారు. మండలాలతో పాటు, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కూడా ఈ నిర్ధారణ శిబిరాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు ఫిజీషియన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ తోపాటు కరీంనగర్ తానా సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫిజీషియన్ వైద్యులు మాట్లాడుతూ, షుగర్ బిపి వైద్యులపై చాలామందికి అవగాహన లేదన్నారు. దానివల్ల వ్యాధి ముదిరి చికిత్స ఆలస్యం అవుతుందన్నారు. ఇలాంటి శిబిరాల వల్ల వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వ్యాధులను అదుపులో ఉంచడం తోపాటు నివారణకు కృషి చేయవచ్చన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, కార్యదర్శి డాక్టర్ మహేష్ కోశాధికారి డాక్టర్ నీలిమ, ఫిజీషియన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ కల్బందే,తాన అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, డాక్టర్ డిసి తిరుపతిరావు, డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, డాక్టర్ సాయిని నరేందర్, డాక్టర్ పలాస రామ్ చరణ్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ తిరునాధర్, డాక్టర్ బండారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మ్యాట్రిమోనీ ఆత్మీయ సమ్మేళనం

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** కరీంనగర్ ఫిలిం భవన్‌లో అమ్మ అసోసియేషన్ సంఘం రెండవ, ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం గోకుల్ మ్యారేజ్ బ్యూరో అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఇరుమల్ల మల్లేశం అధ్యక్షతన జరిగింది. మ్యాట్రిమోనీ సేవలు ఏపీ, తెలంగాణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు.బీయం అర్జున్ రావు ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ సిటీ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అతిథిగా మ్యాట్రిమోనీ జిల్లా ఉపాధ్యక్షులు. ఇరుమల్ల.మల్లేశం కొక్కుల శ్రీనివాస్, సిద్ధం శెట్టి శ్రీనివాస్, తాటికొండ స్వరూప రాణి, జిల్లా సెక్రెటరీ జయరాజు, శ్యామ్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ గౌరవ మ్యాట్రిమోనీ మిత్రులు హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలతోటి ఉపాధ్యక్షులు రమ్య, కవిత సాయి, లక్ష్మి, మమత, రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఉమ్మడి జిల్లాలలో మ్యాట్రిమోనీ కార్యాలయలు ప్రారంభించాలని నిర్యయించినట్లు ఈ సమావేశంలో ఈ సంద తీర్మానం చేశారు.అమ్మ సంఘం ద్వారా ఆపదలో ఉన్న వారికి పలు సంక్షేమ పథకాలను అందించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని సమావేశం తీర్మానించింది.మధ్యవర్ధులకు వడ్డీ లేని రుణాలు ఇప్పించనున్నట్లు చెప్పారు.అంతే కాకుండా సమాజంలోని,వికలాంగులకు ఉచితంగా వివహాలు వారిని అన్ని విధాల ఆదుకోవాలని సమావేశం కోరింది.అలాగే మ్యాట్రిమోనీ.మిత్రులు ప్రమాదవ శాత్తు మరణిస్తే ఆర్థికంగా సహాయ సహాకారాలు అందిస్తామని తెలిపారు.అమ్మ సంఘం ద్వారా అన్ని జిల్లాలలో పలువురికి పెళ్లి సంబంధాలు కుదిరించడం జరుగుతుంద్నారు.మా అమ్మ అసోసియేషన్ సంఘం. ద్వారా చేసిన పెళ్లిళ్లు జరుపుకుని కలకాలం నిండూనూరేళ్ళు సకల సంతోషాలతో ఉండేలా జివించాలని కోరింది. మాట్రిమోనీ తరపున అందరికి శుభాకాంక్షలు తెలిపారు.



# రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా ఉత్తరాద్వార దర్శనం

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం రాంనగర్ నందు, ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉత్తరాద్వార దర్శనం. గుండాస్వామి వారి పురవీధుల్లో పల్లకి సేవ ద్వారా విహరించి ఆలయంలో కొలువు దీరారు. అనంతరం భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్,నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంక్, గౌరవాధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ భక్తులు పాల్గొన్నారు.



# భౌతిక శాస్త్ర పరీక్షలో సత్తా చాటిన పారమిత విద్యార్థులు

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ నిర్వహించిన జాతీయ స్థాయి భౌతిక శాస్త్ర పరీక్ష పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న చవట వెంకట మోక్షిత్ మరియు గంప సహస్ర లు అత్యు త్తమ ప్రతిభ ను కనబరిచి హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు ఫిబ్రవరి లో నిర్వహించే 2026 ఇండియన్ నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్ కు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 12,000 మంది విద్యార్థులు పాల్గొనగా కేవలం 18 మంది విద్యార్థులు మాత్రమే అర్హత సాధించగా, అందులో ఇద్దరు పారమిత పాఠశాల విద్యార్థులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా జాతీయస్థాయి లో అత్యు త్తమ ప్రతిభ ను కనబరిచి అర్హత సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్స్ చంద్రమౌళి శర్మ, శ్రీనివాస్ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్,వియుయం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ , సమన్వయ కర్తలు నాగరాజు, రాము లు ప్రత్యేకంగా అభినందించారు.

# బోగస్ ఓట్లను తొలగించండి

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధికారులకు వినతి



**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో, తహసిల్దార్ వెంకట్ రెడ్డి కి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కి బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూబీ జమ్మికుంట మున్సిపాలిటీలోని వార్డులలో మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులను కొందరు నాయకులు పనికట్టుకుని మరి ఆయా వార్డులలో ఇంటి నెంబర్లు వేసి దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేస్తున్నారన్నారు. అలాంటి అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను వెంటనే తొలగించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓటు చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను సరి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా ఓపెన్ ప్లాట్లు

## అడ్డగోలుగా పెరిగిన పిచ్చి మొక్కలు

## మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

## సమస్యను పరిష్కరించిన కమిషనర్





**జమ్మికుంట డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కృష్ణ కాలనీలో నివాస గృహాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అందులో నుండి పాములు పురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని తద్వారా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల సమస్యను అర్థం చేసుకున్న మున్సిపల్ కమిషనర్ ఆజ్ వెంటనే మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పంపించి జెసిబి ద్వారా పిచ్చి మొక్కలను తొలగించి వారికి ఇబ్బంది లేకుండా చేశారు. తమ సమస్యను చెప్పగానే స్పందించి పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించిన కమిషనర్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఓపెన్ ప్లాట్ యజమానులు ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలి..**

మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో ఉన్న ఓపెన్ ప్లాట్లను యజమానులు ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థల యజమానులు నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల పిచ్చి మొక్కలు పెరిగి అందులో నుండి పాములు పురుగులు ప్రక్కన ఉన్న ఇండ్లలోకి వస్తున్నాయని దీని ద్వారా వారికి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే అలాంటి కాలుస్తాలాలలో పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే స్థలం యజమానులు వెంటనే పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. ఎంప్లాయిస్ కాలనీకి చెందిన తిప్పారపు సుధాకర్ రావు ఇంట్లోకి పాము రావడంతో ఆయన మాకు సమాచారం అందించడంతో ఆయన ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. వారి ఇంట్లోకి పాము రావడం గమనించిన యజమాని సకాలంలో స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందని లేకపోతే ప్రాణా నష్టం జరిగేదని కమిషనర్ తెలిపారు. ఇప్పటికైనా ఖాళీ స్థలం ఉన్న ఇంటి యజమానులు పక్క ఇంటి వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.



# వావిలాలలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ డి ఆర్ పి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండలంలోని వావిలాల గత సంవత్సరానికి- 25 ఆర్థిక సంవత్సరానికి జరిగిన పనుల వివరాల గురించి తెలుసుకునేందుకు సామాజిక తనిఖీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్పి రాజు సర్పంచ్ కొండ అర్జున్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో వావిలాల గ్రామానికి 35 పనులకు గాను 30 లక్షల రూపాయలు రావడం జరిగిందని దీనితోపాటు సామాగ్రి కోసం మరో రెండు లక్షల రూపాయలను కేటాయించాలని వెల్లడించారు. ఉపాధి హామీకి సంబంధించిన పనుల విషయంలో కూలీలకు రేట్లు సరిగా అందాయా లేవా అని తెలుసుకోవడంతో పాటు కూలీల యొక్క అటెండెన్స్ పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన తర్వాత మొదటి సమావేశం జరిగిందని సర్పంచ్ అర్జున్ పేర్కొన్నారు.

# సూడా పరిధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## సుడా చైర్మన్ నరెందర్ రెడ్డి, కమీషనర్ (వైస్ చైర్మన్) ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** శాతవాహన అర్బన్ డెవలాప్ మెంట్ అథారిటీ పరిదిలోని అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్కునేలా చర్యలు తీస్కోవాలని సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ (వైస్ చైర్మన్) ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని సుడా కార్యాలయంలో మంగళవారం రోజు నగరపాలక సంస్థ, సుడా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం 5.10 కోట్ల నిధులకు సంబంధించిన 59 అభివృద్ధి పనుల పై చర్చించారు. పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... సుడా పరిదిలోని గ్రామాల్లో 5. కోట్ల 10 లక్షల నిధులతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన వివిధ రకాల 59 అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని... పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, సుడా ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ శర్మ అర్చకులు చంద్రరావు లు ప్రత్యేక పూజలను చేశారు . స్వామివారికి రావి కంటి రాజు, గర్రెపల్లి నందం, గర్రెపల్లి లక్ష్మీనారాయణ, సూధం సత్యనారాయణ లు పుష్పాలంకరణ కొరకు విరాళం ఇవ్వగా క్యాతం లింగయ్య దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు,, బజ్జూరి శ్రీనివాస్, చిదురాల శివయ్య లు ప్రసాదాలు అందజేశారు, ఈ ఉత్సవాలలో జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ, జుగూరు సదానందం, దేశిని రాధా సదానందం, చుంచు వీరేశం వేముల సారంగం, కూరపాటి సాయి కృష్ణ, దాస్యపు వెంకటరామ్ నరసయ్య, విజిగిరి రవీందర్, పూసాల సతీష్, వేముల వెంకటేష్, తంగళ్ళపల్లి రామ్ కిషోర్, గూడూరు రమేష్ వందలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు

## డిఆర్వోకు వినతి పత్రం సమర్పించి, మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** నగునూరు గ్రామంలో రైతుల రవాణా , రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం చేయడం సరికాదని , అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలెక్టరు కలిసిన రైతులు పెంచాలా సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం, వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి, మూల కృష్ణ రెడ్డి, యాస్వాడ జగదీష్, ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్, మురహరి రావు, అలుస సత్యం, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్‌ను సస్పెండ్ చేసి కేసు నమోదు చేశాం

## కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థిని కొట్టిన ఘటనపై తగిన చర్యలు చేపట్టామని, ఈ మేరకు వార్డెన్ ను సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తో ముఖాముఖిగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ చదువుతున్న హాస్టల్ విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమని, తక్షణమే ఎస్సీ అభివృద్ధి అధికారి ద్వారా విచారణ నిర్వహించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. హాస్టల్‌లో జరిగిన ఈ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు బాధ్యులపై శాఖాపరమైన చర్యలే కాకుండా, క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ అధికారిని ఈ ఘటనపై ప్రత్యేక విచారణాధికారిగా నియమించామని, ఇప్పటికే హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు. బాధిత విద్యార్థినికి హాస్టల్‌లోని ఇతర విద్యార్థులకు తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హాస్టల్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు రెసిడెన్షియల్ స్కూల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ?విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యత, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్ లో ప్రవేశించిన వ్యక్తి ఎవరు అనేది విచారణ జరుగుతున్నదని, విచారణ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తిపై పోలీస్ కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి



**మిర్యాలగూడ, డిసెంబర్ 30(నినాదం) :** వైకుంట ఏకాదశి పర్వదినం మంగళవారం స్థానిక ఈదులగూడ శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయము నందు ఉత్తర ద్వార ధర్శనం రంగ రంగ వైభవంగా జరిగింది. అందులో భాగంగా శ్రీ గోదా - రంగనాయకుల ధనుర్మాస ఉత్సవములలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్తర ద్వారా ధర్శనం చేసుకొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించటం జరిగింది. ఇట్టి కార్యక్రమములో స్థానిక 4, 5 మరియు 16 వ వార్డుల మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి మరియు చల్లా నాగమ్మ-వెంకన్న మరియు స్టానిక ఈదులగుడ పెద్దలు పాల్గొనటం జరిగింది.

## మద్యం మత్తులో వాహనాలు నడిపి


# ప్రాణాలు కోల్పోకండి

### మహబూబాబాద్ ఎస్పీ డా. శబరీష్



**మహబూబాబాద్, డిసెంబర్ 30(నినాదం) :** డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో డీజే కార్యక్రమాలకు అనుమతి లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హం. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం నిషేధం.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. రోడ్లపై క్రాకర్స్ కాల్చడం, కేకులు కట్ చేయడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మద్యం మత్తులో అసభ్య ప్రవర్తనను సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని హెచ్చరించారు. డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది. కానీ ప్రాణం ఒక్కటే అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ డా. శబరీష్ కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వీధిదీపాల సమస్యను పట్టించుకోవాలి



**కోదాడ/నినాదం:** కోదాడ పట్టణంలోని స్థానిక 65వ జాతీయ రహదారి నుంచి బాబు నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై గత మూడు నెలలుగా ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదు. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సంగమేశ్వర ప్రసాద్ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్టోబర్‌లోనే ఫిర్యాదు చేసినా మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్న విద్యుత్ శాఖ హామీ కూడా అమలుకు నోచుకోలేదని, తక్షణమే అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆయన కోరారు.

# కేంద్రం తెచ్చిన కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, డిసెంబర్ 30(నినాదం) :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నూతన కార్యవర్గానికి పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కాలరాసేందుకు కేంద్రం కుట్ర చేసిందన్నారు. కార్మికుల సంక్షేమం ఈ చట్టాలతో తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. సంఘం పెట్టకుండా నిబంధనలు పెడుతున్నారని, 8 గంటల పని విధానాన్ని బదులు 12 గంటల పని విధానం తెచ్చారని దీనివలన కార్మికుల చేత వెట్టి చాకిరీ చేస్తున్నారన్నారు. కార్మికుల చట్టాలు నిర్వర్యం అయ్యాయని చెప్పారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన, కొత్త చట్టాలను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు సీఐటియులో ఉంటే వారికి పని, జీవిత భద్రత కలుగుతుందన్నారు. ఆపదలో ఉన్న వారికి సంఘం అండగా నిలుస్తుందన్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మికుల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. నూతన కార్యవర్గం కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, జిల్లా నాయకులు బిఎం.నాయుడు, మంద రాజు, నూతన అధ్యక్షులు ఎస్కే.పాషా, ఉపాధ్యక్షులు ఎస్పీ, గోవర్ధన్రెడ్డి, బుజ్జిబాబు, రాంబాబు, కోటేశ్వర రావు, ప్రసాద్, రెడ్యానాయక్, శ్రవణ్, సైదులు, యాదగిరి, బాబు, గౌస్, నరేష్ పాల్గొన్నారు.

# ఆదివాసీలు రాజకీయ రంగంలో రాణించాలి

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

## జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



**మహాముత్తారం, డిసెంబర్ 30(నినాదం):** ఆదివాసీలు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపునిచ్చారు. మహాముత్తారం మండలం నరసింగపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ఆదివాసి ప్రజా ప్రతినిధులను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా పంచాయతీరాజ్ చట్టం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఉమ్మడి పంచాయతీ అయినా గండి కామారంలో నూతనంగా ఏర్పడ్డ నర్సింగపూర్లో ఆదివాసి సర్పంచ్ ఉప సర్పంచ్ గా అయిన దాఖలాలు లేవని వాపోయారు, కొన్ని పంచాయతీలలో ఆదివాసులు ఉన్నప్పటికీ కనీసం రిజర్వేషన్ కూడా ఇప్పటివరకు కల్పించకుండా పాలక పార్టీలు అన్యాయం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు, భారత రాజ్యాంగ హక్కులని ఉపయోగించుకొని ఈసారి పంచాయతీ ఎన్నికలలో నర్సింగాపూర్ పంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా పదవి చేపట్టడం అభినందనీయమని అన్నారు, పంచాయతీ నిధులను గ్రామ అభివృద్ధికి సక్రమంగా వినియోగించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు, ఆదివాసులు ప్రజా ప్రతినిధులకు పనికిరారని, ఏమి తెలియదని తెలియదనే భావన ఆధిపత్య కులాలలో పాలకవర్గాలలో ఉంది కాబట్టే ఇంతకాలం అవకాశం ఇవ్వలేదని, వారి అభిప్రాయాన్ని త్వదించి వేయాలని అన్నారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన పైనేని సారయ్య వార్డ్ మెంబర్ పిట్టల రవి మాంత శిరీష దేవేందర్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, కాల్నేని దేవేందర్, బెల్లంకొండ రాజేందర్ మండపు అంకుమల్లు గాదె సమ్మయ్య, కండెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీపై కాంగ్రెస్ దుష్ప్రచారం మానుకోవాలి

## బీజేవైఎం మండల అధ్యక్షుడు అజ్మీరా నవీన్ నాయక్



**మహాముత్తారం, డిసెంబర్ 30(నినాదం):** జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మాత్రమే మారిందని పథకంలో ఎలాంటి మార్పు లేవని బీజేవైఎం మండల అధ్యక్షుడు అజ్మీరా నవీన్ నాయక్ అన్నారు. ఉపాధి హామీ పథకం పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు చేయడం తగదని ఆయన అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు వేతనం 100 నుంచి 150 రూపాయలు మాత్రమే ఇచ్చేదన్నారు. కానీ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాన్ని రెట్టింపు చేసి 300 రూపాయలకు పెంచిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిపై పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# ఎస్టీ లైజన్ ఆఫీసర్‌గా భూక్య మోహన్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి సింగరేణి ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్‌గా భూక్యా మోహన్‌ను నియమిస్తూ భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి నియామకపు పత్రం అందజేశారు. ఎస్టీ లైజన్ ఆఫీసర్ గా నియామకమైన భూక్య మోహన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన గిరిజన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంటర్ కమిటీ, కార్పొరేట్ జీఎం పర్సనల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గిరిజనుల సంక్షేమం కోసం ముందుంటానని, యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తానని, గిరిజనులకు రావాల్సిన ఆర్ఓఆర్ చట్ట ప్రకారం అమలయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ లైసెన్స్ ఆఫీసర్‌గా ఎన్నికైన భూక్య మోహన్ ను సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ హేమనే హేమా నాయక్, ప్రెసిడెంట్ గణేష్, వైస్ ప్రెసిడెంట్ సికిందర్ సింగ్, రూపసింగ్, దేవా నాయక్, ఆర్గనైజషన్ సెక్రటరీ రాములు,రవి కుమార్ ఆర్గనైజషన్ సెక్రటరీ లకావత్ శ్రీనివాస్, బానోత్ కుమార్, శోభన్, రామన్న, శంకర్, బలరాం, రమేష్, వీరన్న,శ్రీను, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌల్చారం, డిసెంబర్ 30( నినాదం):** కౌల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3



43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

# రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉంది

## రైతులు యాప్ ద్వారా యూరియా పొందండి

## జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 30(నినాదం):** మహబూబాద్ జిల్లా రైతులకు సరిపోను యూరియా అందుబాటులో రైతులు ఎవరు ఇబ్బంది పడవద్దని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు.మిర్చి, మొక్కజొన్న,వరి పండించే రైతులకు యూరియాను సహకార సంఘాలతో పాటుగా ప్రైవేట్ యూరియా డీలర్లకు కూడా యూరియాను అందజేయడం జరిగిందన్నారు. రైతులు సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మవద్దని,అందరికీ సరిపోను యూరియాను అందించడానికే అధికారులు నిరంతరం శ్రమిస్తూనన్నారు.గతంలో యూరియా కొరత అయినది వాస్తవమే కానీ,ఈ పంట సీజన్ కు రైతులకు సరిపోను యూరియాను అందిస్తున్నామన్నారు. ఫర్టిలైజర్ యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకొని యూరియా ను సులువుగా బుక్ చేసుకోవచ్చన్నారు. దాని ద్వారా రైతులకు సమయం వృధా కాకుండా తమ వ్యవసాయ పనులు చూసుకోవచ్చు అన్నారు.యాప్ లో యూరియా బుక్ చేసుకునే సమయంలో ఏ డీలర్ వద్ద ఎంత యూరియా ఉందో చూసుకోవచ్చు అన్నారు.కౌలు,పట్టా పాస్ బుక్కు లేని రైతులు యాప్ లో యూరియాని బుక్ చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. మరిపెడ మండలంలోని రైతులకు సరిపోను యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రేపటి నుండి ప్రతిరోజు ఏ షాపులో ఎంత స్టాక్ యూరియా ఉందో రైతులకు తెలిసే విధంగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్,డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,ఏ డి ఏ విజయచంద్ర, మరిపెడ ఏవో వీరా సింగ్,ఇన్చార్జి ఎమ్మార్వో సుచిత్ర, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఆర్ ఐ శరత్ చంద్ర పాల్గొన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా అనంతగిరి మండల ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు. కోడారు రాజేష్ నుండి ఫిర్యాదు స్వీకరించింది, ఈ కేసును దర్యాప్తు చేసింది , కర్ల రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకున్నది, చట్ట విరుద్ధంగా చిత్రహింసలు పెట్టింది,అతనికి చనిపోయే పరిస్థితి తీసుకొచ్చింది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినే అన్నారు.అయితే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారిని సస్పెండ్ చేయకపోవడం దారుణమైన చర్యను అన్నారు.కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు.చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు.తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 10వ తారీఖున కోదాడ పట్టణంలో జరిగే కళా రాజేష్ సంతాప సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని ఈ సభను ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు సైదమ్మ, రత్తమ్మ పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవం... రాజ్యాంగం కల్పించిన వరం

## అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు



**కోదాడ/నినాదం:** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో హిమబిందు మాట్లాడుతూ... ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌర హక్కులు అన్నారు.వాటిని కాపాడి ప్రతి పౌరుడికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆమే అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.న్యాయం, ధర్మం, స్వేచ్ఛ అవకాశాలను అభ్యున్నతి కేవలం కొంతమందికే వర్తించకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం హక్కులను రూపొందించి పొందుపరిచిందని పేర్కొన్నారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో కుల వివక్షత, అంటరానితనం, నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని ఎమ్మార్వో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నగేష్, గ్రామ ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, వార్డు మెంబర్లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి, కాసాని రాముడు, వెల్ఫేర్ ఆఫీసర్ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్ దేవేంద్ర పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు ఘన సన్మానం



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కంటు లాజర్ కు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సభ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ పట్టణంలోని రవీంద్ర భారతి లో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజు కులం తరఫున గెలిచిన సర్పంచులు వార్డు మెంబర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్ మంత్రి శ్రీహరి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ముదిరాజ్ మహాసభ సీనియర్ అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ల చేతుల మీదగా సర్పంచ్ లాజర్ సత్కారంతోపాటు అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు ముదిరాజ్, కంటు వీరయ్య ముదిరాజ్, రామయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ముఖచిత్రం క్యాలెండర్ ఆవిష్కరణ



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం) :** వనపర్తి జిల్లా ముఖచిత్రం క్యాలెండర్ ను మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు తిరుమల మహేష్ ఆవిష్కరించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రూప్ ఆఫ్ కంపెనీ కార్యాలయంలో మంగళవారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ రూపొందించిన క్యాలెండర్ ను తిరుమల మహేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుమల మహేష్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఉన్న ప్రముఖ నాయకులు, ప్రాజెక్టులు, దేవాలయాలు, మజీదులు, చర్చిలు, సంస్థానాలు, చారిత్రాత్మక కట్టడాలు తదితర ఆనవాళ్లకు సంబంధించిన ఫోటోలతో ముద్రించడం అభినందనీయమని చెప్పారు. ముఖచిత్రం క్యాలెండర్ తో జిల్లా చరిత్ర పలువురికి పరిచయంతో పాటు గైడ్ గా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేబి నరసింహ, శంకర్, పొలికే పహాడ్ సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్, వార్డు సభ్యులు మన్యం యాదవ్, బలరాం, లవ కుమార్, బాలకృష్ణ, ఎండి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపాలనపై దృష్టి సారింపు



**నూతనకల్, డిసెంబర్ 30(నినాదం):** నూతనకల్ మండల కేంద్రంలో మంచినీటి కొరతపై గ్రామపంచాయతీ పాలక వర్గం చొరవ చూపింది. గ్రామంలోని పలు వార్డులల్లో మిషన్ భగీరథ వాటర్ అందక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల సమస్యలను తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మంగళవారం నూతన బోరు మోటార్ ను బిగించి పైపులైన్ ద్వారా మంచినీటి కొరత తీర్చారు. మంచినీటి సమస్య కొరత తీర్చిన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత సుధీర్ రెడ్డి,వార్డు మెంబర్లు,బిజెపి నాయకుడు కాపా రవి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పర్యటనను విజయవంతం చేయాలి



**కోదాడ/నినాదం:** జనవరి 4వ కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన చేపట్టనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా జాగృతి నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మీడియా మిత్రుల సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు.జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనవరి 4న గ్రామగ్రామానికీ వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి తరఫున పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ పర్యటన ద్వారా ప్రజల గొంతుకగా జాగృతి నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు భూక్య సంజు నాయక్,తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి కందుల మధు, జితేందర్, గోపి, నరసింహ,నరేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ.96 కోట్ల 85 లక్షలతో సన్న రకం వడ్ల బోనస్

# సొమ్ము రైతుల ఖాతాలలో జమ

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు**

**333 కొనుగోలు కేంద్రాల ద్వారా 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యం కొనుగోలు పూర్తి**



పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ -30 (నినాదం)

పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు రూ,96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్-2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తీ కావడం జరిగిందని తెలిపారు.మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తీ కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు.ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా,ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా,జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను,సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ - 2024-25 సీజన్ కి సంబంధించి 100% పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్-2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## టిఆర్టిఎఫ్ కార్యవర్గం ఎన్నిక



**మంథని డిసెంబర్ 30( నినాదం):**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) మంథని నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆ సంఘం నేతలు ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా మంథని ప్రభుత్వ పాఠశాల సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు పొట్ల నరసింహారాజు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా పి. దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు వారి హక్కుల సాధన పోరాటంలో తమ కార్యవర్గం ముందుంటుందని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామాభివృద్ధికి సహకారం అందించాలి

**మంథని డిసెంబర్ 30 (నినాదం):**

తమ గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని రచ్చపల్లి గ్రామసర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ఆర్జీ 3 జీఎం సుధాకర్‌ను కోరారు. మంగళవారం ఆర్జీ 3 జీఎం సుధాకర్, ఓసీపీ 2 పీఓ రాజశేఖర్‌లను రచ్చపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాడు సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామని, తమకు ఏర్పాటు చేసిన ఆర్అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూరీ చేయాలని, డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జీఎంకు వినతిపత్రం అందజేశారు.

## జూలై 2026 వరకు

# కూనారం ఆర్ఓబి నిర్మాణం పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆర్.ఓ.బీ పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**4 నెలల కాలంలో జడ్పీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలి**

**పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు**



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-30 (నినాదం):
జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని,జూలై 2026 నాటికి ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి,అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద వి.ఐ.పి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటు లోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్,తహసిల్దార్ రాజ్ కుమార్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి

**ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన స్వామివారు**

**భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయం**



**మంథని టౌన్ డిసెంబర్ 30 (నినాదం):** ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామిదేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట పర్వదినం సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వార దర్శనం మంగళవారం తెల్లవారుజాము నుండి ప్రారంభం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తజనం అధిక సంఖ్యలో తరలిరావడంతో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున విష్ణుమూర్తిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే అనంతమైన పుణ్యఫలం దక్కుతుందని గృహ దోషాలు తొలగి పోతాయని భక్తుల విశ్వాసం. ఆలయ అర్చకులు ప్రసాద్ ఆలయాన్ని సుందరంగా అలంకరించారు . విశేష సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు.

## పులి సంచారం నిజమేనని చెప్పిన డీఎఫ్ఓ



**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం)**
కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరించిన తీరుపై కేంద్ర శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణితో ఫోన్లో మాట్లాడి రైతులు, స్థానికులు భయపడకుండా ఉండేందుకు అవసరమైన చర్యల్ని చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. అయితే అక్కడి ప్రాంతంలోకి వెళ్లిన అటవీశాఖ అధికారులు పులి కాలి ముద్రలు ఉన్నట్లు ధ్రువీకరించారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతం నుంచి ఇక్కడికి.వచ్చిందని మగ పులిగా భావిస్తున్నామని అధికారులు తెలిపారు. అయితే కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతం లేకపోవడంతో అది పెద్దపల్లి జిల్లాకు వెళ్ళి ఉంటుందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేశారు. పులి సంచారం విషయమై స్థానిక ప్రజలు, రైతుల్లో కొందరు సంఘటన విషయాన్ని మంత్రి దృష్టికి తేవడం తో ముందుగా కొందరితోనూ కేంద్ర మంత్రి ఫోన్ లో మాట్లాడి అధైర్య పడొద్దని చెప్పారు.

## యాజమాన్యానికి కార్మికుల ఇబ్బందులు పట్టవాలి

**తక్షణమే కోల్ కారిడార్ రోడ్డు రిపేర్ చేపట్టాలి**

**సీఐటియూ ఆధ్వర్యంలో ధర్నా**



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 27,(నినాదం):**
బొగ్గు ఉత్పత్తి సాధనలో ప్రధాన భూమిక పోషిస్తూ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలకమైన కార్మికులు, ఉద్యోగుల ఇబ్బందులు, సమస్యలు సింగరేణి యాజమాన్యానికి పట్టాదా అని సి.ఐ.టి.యు ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కుంట ప్రవీణ్ ప్రశ్నించారు. మంగళవారం కోల్ కారిడర్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరిఖని, యైటింక్లయిన్ కాలనీ, సెంటినరీ కాలనీలను అనుసంధానం చేస్తూ ఉన్నటువంటి కోల్ కారిడర్ రోడ్డులో గుంతలు, ఇరుకు రోడ్డు మూలంగా డ్యూటీకి వెళ్లి వచ్చే కార్మికులకు, సాధారణ ప్రజానికం ప్రమాదలకు గూరవుతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం ధోరణి అవాలంభించడం సరికాదని అన్నారు.తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నీళ్ల మధ్య తండ్రి నేత్రాలను దానం చేసిన జర్నలిస్టు సోదరులు



**గోదావరిఖని, డిసెంబర్ 30 ,(నినాదం):** తండ్రిని కోల్పోయిన అపార దుఃఖాన్ని గుండెల్లో దాచుకుని కూడా జర్నలిస్టులైన మామిడి కుమారస్వామి, మామిడి సత్యనారాయణ సోదరులు మహత్తర మానవత్వానికి నిలువెత్తు ప్రతీకలుగా నిలిచారు. కన్నీళ్ల మధ్యనే కన్నుల వెలుగును పంచే సంకల్పంతో ముందుకు వచ్చిన వారు, సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ తండ్రి రాయలింగు(72) నేత్రాలను మంగళవారం దానం చేశారు. సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని శాలపల్లిలోని నివాసంలో ఈ నేత్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు ద్వారా విజయవంతంగా నిర్వహించారు. వారి ఈ పవిత్ర నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నిండనుంది. వ్యక్తిగత దుఃఖంలోనూ దానగుణం ఎలా ఉండాలో ఈ సోదరులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పలువురు ప్రశంసించారు. మృతుని భార్య లక్ష్మీతోపాటు కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీం పాషా, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ శృతిమించితే ఉపేక్షించం

**-డిజే, మద్యం తాగి న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు**


**-'ఖని' టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు హెచ్చరిక**




**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 30(నినాదం):**
ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ జరుపుకోవాలని, వేడుకల పేరుతో ప్రజానీకానికి ఇబ్బందులు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు హెచ్చరించారు. మంగళవారం న్యూ ఇయర్ వేడుకల పై మీడియా ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువకులు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని పేర్కొన్నారు. వేడుకల నేపథ్యంలో ముమ్మురంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా సరే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు అధిక శబ్దం వచ్చే బాక్సులు పెడితే ఉపేక్షించేది లేదని,అలాంటి వారి పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసు వాళ్ళు పెట్టిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయాల్ 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలసి సంతోషకరమైన వాతావరణం లో వేడుకలను నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు.నిబంధనలు ఉల్లంగించి, ప్రజల శాంతికి విఘాతం కలిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**-మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 30, (నినా దం):**
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రామగుం డం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అ న్నారు. ముక్కోటి ఏకా దశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక యైటింక్లయిన్ కాలనీ లోని సుప్రసిద్ధ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24గంటల పాటు అయ్యప్ప అఖండ నామస్మరణ పారాయణలో చందర్ పాల్గొని అయ్యప్ప నామస్మరణ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి అద్దంకి సారంగచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ నాయక్, స్టాలిన్ గౌడ్, రౌతు రమేష్, కుమార్ నాయక్, కండె సాగర్,చెన్నూరి మధు, మినుగు రాజబాబు, మారుపాక రాజయ్య, ముక్కెర శివ, మల్లారెడ్డి బిఆర్ఎస్ నాయకులు గుడెల్లి రాంచందర్, ముక్కెర మొగిలి తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో

# హద్దు మీరితే కఠిన చర్యలు

**ఆనందంగా వేడుకలు జరుపుకోండి**

**తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**

**పోలీస్ కమిషనర్**



గోదావరిఖని, డిసెంబర్ 30 ,(నినాదం): రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని బైక్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం, భారీ స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచామన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సి.పి. వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



**గోదావరిఖని, డిసెంబర్ 30 (నినాదం):**
రామగుండం నియోజకవర్గంలో గౌడ కులవృత్తి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు గౌడ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అసెంబ్లీలో గౌడ కులస్థుల సమస్యలను ప్రస్తావిస్తూ, మేడిపల్లి ఓసీపీ పరిధిలోని 50 ఎకరాల భూమిని తాటి, ఈత సాగుకు కేటాయిం చాలని ఎమ్మెల్యే కోరడాన్ని స్వాగతిస్తూ మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సంద ర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ%ొ% గౌడ కుల సమస్య లపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెంట ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు హన్మంతుగౌడ్, వంగ శ్రీనివాస్, బాలసాని స్వామి, కోట రవి, మంద రమేష్, గద్దం రవి, సురేందర్ , మాచిడి మహేందర్ గౌడ్, బండారి రవి,బిందే నాగభూషణం, పొన్నం విజయ్ కుమార్, పొన్నం అంజయ్య, గంగ శ్రీనివాస్ , మూల అశోక్ , తాళ్లపల్లి కృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, నేరేళ్ల బాపు, గున్నాల శ్రీధర్, భరత్ , ఆరెల్లి పోషం, గోపగోని మోహన్ , పైడిపెల్లి రాంమూర్తి, ఐరేని చిన్న యాదగిరి, గోపగోని సతీష్ , మూల శ్రీనివాస్, మునిగాల సంపత్ ,జనార్దన్(లడ్డు), గణగోని భాస్కర్, సంతోష్ , చినమూల విజయ్, ఖాజిపల్లి నర్సాగౌడ్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో మనాలి ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 30, (నినాదం):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా గోదావరిఖని శ్రీ కోదండ ఆలయంలో లో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు .అందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్ దంపతులు మనాలి ఠాకూర్ ను ప్రత్యేకంగా సన్మానించారు. కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్సై

**మంథని, డిసెంబర్ 30(నినాదం)**
ముత్తారం మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ముత్తారం ఎస్ ఐ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 31 వ తేదీ వేడుకల ముందస్తు చర్యల్లో భాగంగా రాత్రి ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు,రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేడుకలను జరుపుకోవాలని ఎస్ ఐ సూచించారు.ప్రధాన కూడళ్లలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఆకస్మిక వాహనల తనిఖీలు నిర్వహించబడతాయన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితం



**గోదావరిఖని, డిసెంబర్ 30 ,(నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గోదా వరిఖని వన్‌టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. వాహన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్స్ కీలక పాత్ర వహిస్తారని సీఐ తెలిపారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక ప్రమాదాలు నివారించవచ్చుని అన్నారు. ఆటోల్లో కుటుంబ సభ్యుల ఫోటోలు ఉంచుకో వడం ద్వారా తప్పుదారులు పడకుండా ఉండే భావన కలుగుతుందని సూచించారు. కొంత మంది డ్రైవర్ల నిర్లక్ష్య ప్రవర్తనతో ఆటో డ్రైవర్ల అందరికి చెడు పేరు వస్తోందని, అలాంటి వారు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలంటే డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలన్నది గుర్తుచేశారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక





మంథని టౌన్ డిసెంబర్ 30 (నినాదం): మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికను మంగళవారం మంథనిలో నిర్వహించారు. ఎలాక్ట్రాని క్ మీడియా 12 మంది సభ్యులతో ఎన్నుకున్న కార్యవర్గం సభ్యుల్లో అధ్య క్షులుగా జంజర్ల శంకర్ (హెచ్ఎం టీవీ), ఉపాధ్యక్షులు: యం డి ఖాన్ (ఎన్టీవీ), ప్రధాన కార్యదర్శి:కిరణ్ గౌడ్ (6 టీవీ), కార్యదర్శి: బండ లక్ష్మీ నారాయణ. (ఆర్ టి వి), కోశాధికారి: మాచిడి రాజేంద్ర ప్రసాద్ గౌడ్ (వి6న్యూస్), సంయుక్త కార్యదర్శి:మూగ శ్రీకాంత్ (టీ న్యూస్), తోపాటు కార్యవర్గ సభ్యులు:యం. శివ ప్రసాద్ ,చిట్లిమెల్ల. సంతోష్.రావికంటి. సతీష్ కూమార్ లను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులు - మేడగోని గోపాల్ గౌడ్,గౌరవ సలహాదారులు పినగాని శ్రావణ్ కుమార్ ఎన్నిక నిర్వహించారు.



విద్యావంతులు, నిరుద్యోగ మహిళలకు

# నైపుణ్యాభివృద్ధి దిశగా మరో ముందడుగు

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** నిజామాబాద్ పట్టణంలో విద్యావంతులు, నిరుద్యోగ మహిళ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇనిస్టిట్యూట్ బైతుల్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో త్రైమాసిక ప్రమోషన్ స్కిల్స్ శిక్షణా కోర్సు పథకాన్ని మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 4% రిజర్వేషన్ అందించడం ద్వారా మైనార్టీ పిల్లలు ఇంజనీరింగ్ ఎంబీబీఎస్ చదివి డాక్టర్ ఇంజనీర్లు అవుతున్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే నైపుణ్య శిక్షణ ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే బైతుల్ మాల్ సంస్థ ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహిస్తు న్నామని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి రోడ్ నిర్మాణానికి పది లక్షల రూపాయలు, భవన మొదటి అంతస్తు నిర్మాణానికి 25 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తన సొంత నిధుల నుంచి రెండు లక్షల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మహిళలు, విద్యార్థులకు ఉపాధికి అనుకూలమైన పలు కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, మెహందీ డిజైన్, అడ్వాన్స్ బ్యూటీషియన్ వంటి కోర్సుల్లో నిపుణుల ద్వారా శిక్షణ అందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించేలా మార్గనిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బైతుల్ మాల్ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, శిక్షణార్థులు పాల్గొని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల జీవితాల్లో మార్పుకు ఈ శిక్షణ కేంద్రం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఫిబ్రవరి 25 నుండి మార్చి 16వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం):** ఫిబ్రవరి 25 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్,అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ,

ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 34 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 13,547 మంది హాజరు కానున్నారని, అందులో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 6879 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం పరీక్షలకు 6668 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు, సిట్టింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరయ్యేలా పరీక్ష సమయానికి అనువుగా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించాలని ఆదేశించారు. రవాణా, పోలీస్, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నేర సమీక్షా సమావేశం: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** మంగళవారం రోజున పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన నవంబర్ నెలకు సంబంధించిన సమగ్ర నేర సమీక్షా సమావేశం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించబడింది. ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్ లోని శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల దర్యాప్తు,, రాబోయే నూతన సంవత్సర వేడుకల భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. పెండింగ్ కేసుల సమీక్ష 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు మరియు ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు. సైబర్ నేరాలు, సాంకేతికత: సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, 'సీఐఆర్' పోర్టల్ వినియోగం సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా: ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు: డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి, ఫిర్యాదుల పరిష్కారం: కలెక్టర్ ప్రజావాణి, పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్, మాధవి, విజయ కుమార్, వెంకటస్వామి, సతీష్ కుమార్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఆటల పోటీలలో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

**గుండాల, డిసెంబర్ 30 (నినాదం న్యూస్):** పాల్వంచ పట్టణం లో మంగళవారం నిర్వహించిన పీఎం శ్రీ జిల్లా స్థాయి ఆటల పోటీలలో గుండాల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని వాలీ బాల్ మరియు ఖో-ఖో క్రీడా పోటీలలో ప్రథమ స్థానంలో మరియు షార్ట్పుట్ లో ద్వితీయ స్థాయిలో నిలిచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా పతకాలు అందుకొని రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో కూడా గెలచి పాఠశాల పేరును మరింత రాష్ట్రస్థాయిలో నిలిచేలా చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ కె. జ్యోష్న దేవి, పాఠశాల పి.ఈ.టి గుగు లోత్ రవీందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఆకాక్షించారు.



# గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న పిక్కిలి వెంకటమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం మంగళవారం చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారి ఇంటికి వెళ్లి నూతన పట్టు వస్త్రాలు అందజేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కృష్ణ యాదవ్, బాపనపల్లి వెంకటేష్, నక్క రాములు, విభూతి



నారాయణ, వినోద్ గౌడ్, చీర్ల సత్యం సాగర్, మధు గౌడ్, శరవంద, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, చీర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు



# సిద్ధూ జొన్నలగడ్డతో నాగవంశీ మరో మూవీ

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించింది. వీరి కాంబినేషన్‌లో 'ప్రొడక్షన్ నెం. 40'గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సిద్ధు జొన్నలగడ్డ కలిసి పని చేస్తున్న సినిమా కావడంతో ఈ హ్యాట్రిక్ కాంబోపై ప్రేక్షకులు మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' చిత్రంతో తన ప్రతిభను నిరూపించుకున్న స్వరూప్ ఆర్ ఎస్ జే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మార్క్ స్క్రీన్ ప్లేకి, సిద్ధు ఎనర్జీ తోడైతే సినిమా సరికొత్తగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# చిరంజీవి కామెడీ టైమింగ్‌ను చూస్తారు

### మన శంకరవరప్రసాద్ గారుపై అనిల్ రావిపూడి

ఈ సంక్రాంతికి రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఆడియన్స్‌ను కచ్చితంగా అలరిస్తాడని దర్శకుడు అనిల్ రావిపూడి భరోసాగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి హీరోగా తెరకెక్కుతోన్న చిత్రమిది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా మూడో పాటను రిలీజ్ చేయనున్నారు. గుంటూరులో ఈ



సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో అనిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిలో ఉన్న కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూస్తారు. ఆయన ఈ చిత్రం కోసం ఎంతో శ్రమపడి లుక్ మార్చుకున్నారు. చూసినవారంతా చరణ్‌కు తమ్ముడా అని అడుగుతున్నారు. ఈ సినిమాకు ఆయన లుక్ అలా రావడం నా అదృష్టం. ఇండస్ట్రీకి చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున నాలుగు మూలస్తంభాలు. వీరిలో ఏ ఇద్దరు కలిసి నటించినా అది గొప్పగా ఉంటుంది. 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్, చిరంజీవి కలిసి సందడి చేస్తారు' అని చెప్పారు.

# రిద్ధి కుమార్‌కు ప్రభాస్ గిఫ్ట్

ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటి రిద్ధి కుమార్ స్పీచ్ వైరలైన విషయం తెలిసిందే. తనకు ప్రభాస్ ఓ చీరను గిఫ్ట్‌గా ఇచ్చారని.. ఆ చీర కట్టుకోవడం కోసం తాను మూడేళ్లు వేచి చూసినట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌కు కట్టుకొచ్చినట్లు చెప్పారు. దీంతో ప్రభాస్ ఆమెకు శారీ ఎందుకు గిఫ్ట్ ఇచ్చారని రకరకాల కామెంట్స్ వినిపించాయి. తాజాగా రిద్ధి ఒక ఇంటర్వ్యూలో దాని గురించి స్పందించారు. తాను ప్రభాస్ పుట్టినరోజుకు గిఫ్ట్ ఇవ్వగా రిటర్న్ గిఫ్ట్‌గా తనకు శారీ ఇచ్చినట్లు తెలిపారు.



# రోజూ వ్యాయామమే ఫిట్‌నెస్ రహస్యం

### వందో సినిమాపై నాగ్ ప్రత్యేక దృష్టి

NINADAM CINEMA


టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలు ఉన్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జునే. 66 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా కనిపిస్తూ యంగ్ హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకొని డైటింగ్ చేయలేదు. వేళకు తింటాను. దానితో పాటు రోజూ కచ్చితంగా ఉదయం వ్యాయామం చేస్తాను. ఇప్పటికి 45 ఏళ్లుగా నేను జిమ్ చేస్తున్నాను. ఏరోజూ కూడా మిస్ అవలేదు. ఎప్పుడైనా ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప మిగతా రోజుల్లో కచ్చితంగా జిమ్‌కు వెళ్తా. అన్నిటికంటే ముఖ్యంగా నేను ఏ విషయాన్నైనా పాజిటివ్‌గా తీసుకుంటాను. ఎలాంటి సమస్య అయినా నన్ను నేను నిరుత్సాహపరుచుకోను అని చెప్పారు. ఇక 2025 గురించి నాగార్జున మాట్లాడుతూ తాను ఈ ఏడాది ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. కెరీర్ పరంగానే కాకుండా పర్సనల్‌గానూ చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఇంతకుమించి తానేం కోరుకోవడం లేదన్నారు. ఈ



సంవత్సరం అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారని.. అలాగే నాగచైతన్య- శోభిత ఒక్కటై ఏడాది పూర్తయిందన్నారు. వాళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాగార్జున కెరీర్ విషయానికొస్తే.. ఈ ఏడాదిలో ఆయన రెండు సినిమాల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'కూలీ'లో ఆయన నటించిన సైమన్ పాత్రకు మంచి ఆదరణ సొంతమైంది. అలాగే కుబేరలో మాజీ సీబీఐ అధికారి దీపక్‌తేజ్‌గా కనిపించి మెప్పించారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో నాగార్జున బిజీగా ఉన్నారు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్‌పై చైనా అక్కసు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమల్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. ఇదే ఈ కథకు మూలంగా తెలుస్తోంది. అయితే, దీనిపై తాజాగా చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ మేరకు తమ సంపాదకీయంలో భారత సినిమాపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ తమ దేశాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేసింది. భారత దళాలు అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడి.. చైనా సైనికులపై దాడి చేశాయంటూ అసత్యాలు వల్లెవేసింది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787